1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం సెప్టెంబర్ 4, 2024



సీరోల్ ఎస్సై నగేష్‌కు సీఎం అభినందన

నవతెలంగాణ-మహబూబాబాద్

భారీ వర్షం ధాటికి మరిపెడ మండలంలోని సీతారాం తండాను వరద ముంచెత్తింది. దీంతో సమాచారం అందుకున్న సీరోల్ ఎస్సై నగేష్ తన సిబ్బందితో వెళ్ళి ప్రజలను ఎత్తైన ప్రదేశంలోకి తరలించడంతోపాటు ఓ వృద్ధురాలిని స్వయంగా ఎస్సై నగేష్ జోలె కట్టి ఎత్తుకొని వెళ్ళారు. ఎస్సై ప్రతిభ, ధైర్య సాహసాలకు మెచ్చి ఆయయను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో నగేష్‌ను సన్మానించారు.

విద్యుత్ సిబ్బందికి గ్రామ ప్రజల అభినందన

నవతెలంగాణ-బయ్యారం



తుఫాన్ ప్రభావంతో విద్యుత్ అంతరాయం లేకుండా బంజారతండాకు విద్యుత్‌ను అందించిన విద్యుత్ సిబ్బందిని గ్రామ ప్రజలు అభినందించారు. తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా పాకాల యేరు ఉధృతంగా ప్రవహించి మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీ పరిధి బంజారతండాను ముంచివేసింది. ఈ ప్రాంతంలో 33 కేవీలైన్ తెగి విద్యుత్ కు అంతరాయం ఏర్పడితే, ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించారు. లైన్ ఇన్‌స్పెక్టర్ సలీం తోటి సిబ్బందితో మరమ్మత్తు చేయించారు. పలు జాగ్రత్తలు తీసుకొని లైన్ క్లియర్ చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంగళశారం విద్యుత్ సిబ్బందిని అభినందించారు.





అధికారులను అప్రమత్తం చేసాం



-చెరువుల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్ -వరద బురదలో రాజకీయాలు వద్దు

- వరద బాధితులకు నష్టపరిహారం అందజేస్తాం
- మహబూబాబాద్‌లో కబ్జాకు గురైన చెరువులను పరిరక్షించాలి
- ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ వ్యాప్తంగా చెరువులు, కబ్జాలు, అక్రమ లేఔట్‌లు నాళాల ఆక్రమణ మూలంగా ప్రకతి ప్రకోపించి విధ్వంసం సృష్టించిందని, వాతావరణశాఖ నివేదికలు తెప్పించుకొని అధికారులను అప్రమత్తం చేయడం మూలంగా భారీగా ప్రాణ ఆస్తి నష్టం తగ్గించగలిగామని ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్‌రెడ్డి అన్నారు. ఖమ్మం నుంచి బయలుదేరిన సీఎం మంగళవారం మహబూబాబాద్ మీదుగా మరిపెడ మండలం సీతారాంపురం తండాను సందర్శించి బాధిత గిరిజనులను ఓదార్చారు. వరదకు కొట్టుకుపోయిన పురుషోత్తమాయగూడెం నేషనల్ హైవే జాతీయ రహదారి వంతెనను పరిశీలించి మహబూబాబాద్ కలెక్టరేట్ చేరుకున్నారు. కలెక్టరేట్‌లో ఛాయాచిత్ర ప్రదర్శన తిలకించిన అనంతరం జిల్లా అధికారుల సమీక్షలో సీఎం మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లాలో నలుగురు చనిపోవడం, ఆస్తి, పశు నష్టం జరగడం బాధాకరమన్నారు. వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. వరద వర్షం పూర్తయ్యేంతవరకు ప్రజలకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని అన్నారు. విష జ్వరాలు, అంటువ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలను ఆదుకోవడం కోసం గ్రామపంచాయతీ, పోలిస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన పోలిస్ సిబ్బందిని వరద ప్రాంతాలకు పంపించాలని ఆదేశించారు. గ్రామాల్లో వరద మూలంగా తాగునీరు కలుషితమై అంటువ్యాధులు, విష జ్వరాలు వస్తాయని అన్నారు. ప్రజలకు తాగునీరు అందించాలని గ్రామంలో దోమ నివారణకు ఫాగింగ్ చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, భారీ వర్షం లేకుంటే అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని, రోడ్లు శుభ్రం చేయాలని ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. జిల్లాలో జరిగిన వరద నష్టం చెరువులో గండ్లు ప్రమాద భరిత గ్రామాలు వాగులు, చెరువుల వివరాలు పై ప్రత్యేక నివేదిక ఏర్పాటు చేసి బ్లూ బుక్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాబోయే కాలంలో బదిలీపై వచ్చిన అధికారులకు ఈ బ్లూ బుక్ అందుబాటులో ఉంచాలన్నారు. రాబోయే కాలంలో వరదలు విపత్తులు వచ్చినప్పుడు ఈ బుక్ ద్వారా జిల్లా యంత్రాంగం అప్రమత్తమై నష్టాన్ని నివారించగలుగుతుందని అన్నారు. అలాగే మహబూబాబాద్ జిల్లాలో చెరువులు కబ్జాకు గురయ్యాయని స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్ తన దృష్టికి తీసుకొచ్చాడని, ఆ చెరువులను పరిరక్షించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. నీటిపారుదల, రెవెన్యూ శాఖ మునిసిపల్ శాఖలు సంయుక్తంగా చెరువుల ఎఫ్టిఎల్ పరిధిలో నిర్మాణాలు, నాలా ఆక్రమనలపై ప్రత్యేక నివేదిక తయారు చేసుకోవాలని అన్నారు. సదరు ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైడ్రా తరహాలోనే జిల్లాలో ప్రత్యేకంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

అంతకుముందు రాష్ట్ర రెవెన్యూహౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... భారీ వర్షాలు మూలంగా మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్ నుండి ఇంటికన్నె వరకు రైల్వే ట్రాక్ దెబ్బతిన్నగా సకాలంలో గుర్తించడం మూలంగా 1700మంది రైల్వే ప్రయాణికులను కాపాడే కలిగినామని అన్నారు. భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అయిన రైల్వే ప్రయాణీకులు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాలికలతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదలు కారణంగా నష్టపోయిన వారి వివరాలు తెలుసుకుంటూ క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేస్తూ, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ... విపత్తులు సంబవించినపుడు నష్ట నివారణ కోసం అన్ని విభాగాలతో ప్రత్యేక కో-ఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లాలో జరిగిన ప్రాణ,పశు,ఆస్తి,పంట,రోడ్లు,చెరువులు నష్టం పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేనివని అన్నారు.





సీఎం వెంట మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి,,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా అధికార యంత్రాంగం తదితరులు ఉన్నారు. పిడి నర్మద, ఆర్డీవో నరసింహారావు, తహసిల్దార్ సైదులు, ఎంపీడీవో విజయ, వ్యవసాయ శాఖ, రోడ్లు భవనాల శాఖ, వైద్య ఆరోగ్య, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నారు.



వరద బాధితులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం), సీఐటీయూ

నవతెలంగాణ -మరిపెడ

జలదిగ్బంధంలో చిక్కుకొని సర్వస్వం కోల్పోయిన వరద ముంపు ప్రాంత రైతులను, పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండలంలోని లునవత్ తండ, ఊల్లెపల్లి, భూక్యతండ, తదితర ప్రాంతాలను వారు సందర్శించారు. పలు రైతుల పంట చేనులను, కూలిన ఇండ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న మాట్లాడుతూ... మరిపెడ మండలంలో 56 సంవత్సరాలలో ఎన్నడూ చూడని విధంగా నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసాయని, పలు గ్రామాలలో ఇండ్లు కూలిపోయాయని, రోడ్లన్నీ జలమయమై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయని అన్నారు. వ్యవసాయ కూలీలు పేద రైతుల ఇండ్లలో క్వింటాలకొద్దీ బియ్యం, వడ్లు, వంట సామాగ్రి వరదల్లో కొట్టుకు పోయినట్టు చెప్పారు. వారికి 6నెలలకు సరిపడా వంట సామాన్లు, దుస్తులు, చెద్దర్లు ఇవ్వాలని కోరారు. వరదల వల్ల మృత్యువాతపడిన మూగ జీవాల బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.50వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కార్యదర్శి పసుపులేటి యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ బండ వీరస్వామి, కోశాధికారి సైదులు, జామ్మూర్తి, సీనియర్ కార్మిక సంఘాల నాయకుడు సురబోయిన భిక్షం, మండల నాయకులు బిక్కు, వెన్న ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి 'విక్రమ్' విరాళం

- తహసీల్దార్ వినోద్ కుమార్‌కు చెక్కు అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వరదబాధితుల సహాయార్థం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్‌కుమార్ సంస్థ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5000 విరాళం అందించారు. సంబంధిత చెక్కును మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వినోద్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం నిలిపివేసి సంబంధిత మొత్తాన్ని వరద బాధితులకు సహాయార్థం విరాళం అందించినట్టు చెప్పారు.



బురద రాజకీయాలు మానుకోవాలి

- మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క

నవతెలంగాణ-మరిపెడ



రాష్ట్రంలో ప్రకృతి ప్రళయానికి గురై తీవ్రంగా నష్టపోయిన ప్రజలను, ముంపు ప్రాంతాలను సందర్శించడానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరైనది కాదని, బురద రాజకీయాలు మానుకోవాలని రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హితువు పలికారు. మంగళవారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం వరద ముంపు ప్రాంత బాధితులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించడానికి వస్తున్న సందర్భంగా ఆమె ముందస్తుగా సీతారాం తండాకు చేరుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి ఓ మహిళ అనుచితమైన వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను గౌరవిస్తుందని, ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన గొప్ప వ్యక్తి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నేతలు నాలాలు కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే ఖమ్మం జిల్లా ముంపు ప్రాంతానికి గురికావడానికి వచ్చిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లా అంటే ఒకప్పుడు గౌరవం ఉండేదని ఆ గౌరవాన్ని బురద రాజకీయాలు చేసి ఉన్న గౌరాన్ని పోగొట్టుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయకుండా చేతనైతే తమతో చేయి కలిపి ప్రజలను కాపాడుదామనే ఆలోచన వారికి లేదన్నారు. ఆమె వెంట మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికోమి యుగంధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తాజుద్దీన్, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు అఫ్జల్, మాజీ ఎంపీటీసీ అంబరీష, మెన్చు అశోక్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలి : సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



భారీ వర్షాణ కారణంగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుండ్లకుంట కాలనీలో అకాల భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడారు. పకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసాయని, మహబూబాబాద్ జిల్లాలో 30నుంచి 35ఏండ్లలో ఎన్నడూ చూడని విధంగా నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసాయని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో పేదలు ఇల్లు కట్టుకొని నివసిస్తున్న అవుట్ కట్స్ కాలనీలలో భారీ వర్షాలకు ఇండ్లలోకి నీరు వచ్చి ఇండ్లు కూలి పోయాయని అన్నారు. రోడ్లన్నీ జలమయమయ్యాయని రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే ఇండ్లు కూలిపోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్ల మరమ్మతు పనులు తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాంనాయక్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రావుల రాజు, చీపిరి యాకయ్య, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న, చాగంటి భాగ్యమ్మ, తోట శ్రీను, మచ్చ వెంకన్న బూర్గుల లక్ష్మణ్, గాడిపెల్లి శ్యామ్, గుండ్ల బిక్షపతి, సుర్ణపు ముత్తయ్య, కుర్ర రవి, చేరాల రాజేశ్వరి, మీశాల స్వరూప, బేత మల్ల వెంకటాద్రి, పూల సతీష్, పూల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు

విష జ్వరాలు ప్రబలుతున్నందున ప్రతి ఒక్కరు మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్ కోరారు. మంగళవారం స్థానిక 6వ వార్డులో వైస్ చెర్మెన్ జినుగ సురేందర్ రెడ్డితో కలిసి మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ముందు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఇంటిలోని డ్రమ్ములలో, కూలర్లలో, నీటి తొట్ల లో నీరు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు భుభ్రం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ప్రబలే ప్రమాదం ఉన్నదని, ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జ్వరం లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా సమీప ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి, డాక్టర్ మహేష్, వార్డ్ ఆఫీసర్ పట్టాభి, శ్రీను, ఏఎన్ఎం అనురాధ, ఆశా వర్కర్లు లత, సుజాత, సమ్మక్క, శోభ, కోమలత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఆకేరు వాగు బ్రిడ్జిని ఎమ్మెల్యే, ఎంపీ పరిశీలన

నవతెలంగాణ-చిన్నగూడూరు



గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చిన్నగూడూరు ఆకేరు బ్రిడ్జిపై నుండి వరద నీరు ఉధృతి తీవ్రంగా ఉంది. చిన్నగూడూరు వైపు రోడ్డు ధ్వంసమై రాకపోకలు స్తంభించాయి. అలాగే పంట పొలాలు దెబ్బతి న్నాయి. ఈ దష్ట్యా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్, ఎంపీ బలరాంనాయక్ పరిశీలించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, ప్రమోద్‌రెడ్డి, మం డల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శిలు నాగేష్, దాసరి రాజు, పట్ల కిరణ్, నాయకులు జగన్, ఆదం, శ్రీను, ఎమ్మార్వో మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, తదిత రులు పాల్గొన్నారు.

'రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి'

నవతెలంగాణ-మహబూబాబాద్



భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి తక్షణం ఎకరానికి రూ. 20,000 నష్టపరిహారం చెల్లించాలని మహబూబాబాద్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గుణగంటి రాజన్న రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్లు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం రైతు సంఘం జిల్లాప్రతినిధి బృందం సభ్యులు పరిశీలించారు. మహబూబాబాద్ మండలంలోని రేగడి తండా, మల్యాల, రజాలి పేట బేతులు. తదితర గ్రామాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను సర్వే చేసి తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 1590 చెరువులు ఉండగా దాదాపుగా 68 చెరువులు గండ్లు పడ్డాయని చెరువుల కింద పొలాలు ఇసుక బీటలు పారి రైతాంగం తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాల్లో సమగ్ర సర్వే చేసి వరి పం టలతోపాటు మిగతా పంటల కూడా నష్ట పరిహారం, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుడ్డేల రామ్మూర్తి, చేపూరి గణేష్, గాడిపెల్లి వెంకన్న, చందునాయక్. భాను వీరన్న షరీఫ్, రేణుక, కేశవులు, ఆకుల రమేష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : ఎంపీడీవో

నవతెలంగాణ-శాయంపేట



ప్రతి ఒక్కరు తాము తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, పండ్లు, పౌష్టికా హారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా జీవిస్తారని ఎంపీడీవో ఫణీచంద్ర అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మంగళవారం అంగన్వాడి టీచర్స్ పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. పిల్లలు ఎదగడానికి ప్రతిరోజు కోడిగుడ్లు, పాలు, పండ్లు, పౌష్టికాహారాన్ని అందించాలని, బాలబాలికలు, మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహార విశిష్టతను తెలియజేశారు. అనంతరం పోషణలోపం గ్రామంలో కనిపించొద్దని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కీర్తిఅనిత, కారోబార్ పెంబర్తి రాజు, అంగన్వాడీ టీచర్లు రేవతి, మధుర, సరిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధిపనులపై ప్రజావేదిక

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఫణీచంద్ర మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని 24 గ్రామాల్లో 2023 ఏప్రిల్ 1 నుండి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీపథకంలో రూ.3.97కోట్ల నిధులతో జరిగిన ఉపాధి పనులపై 15వ విడత సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 3 వరకు గ్రామాల్లో తనిఖీ నిర్వహించి, గ్రామ సభలలో వెల్లడించి, దానిపై తుది నివేదికను సమర్పించుటకు ప్రజావేదిక కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడునని ఎంపీడీవో తెలిపారు. ప్రజా వేదిక కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొనాలని కోరారు.

కుడా పరిధిలోకి వెళ్లడానికి నిరాకరిస్తూ తీర్మానాలు

నవతెలంగాణ-శాయంపేట



కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోకి వెళ్లకుండా తిరస్కరిస్తూ 5 గ్రామసభల్లో ప్రజల అభిప్రాయాల మేరకు అధికారులు తిరస్కా ర తీర్మానాలు చేశారు. కుడా పరిధిలో విలీనానికి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని కోరుతూ, గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. డిపిఓ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని గోవిందాపూర్, జోగంపల్లి, ఆరేపల్లి, సూరంపేట, నర్సింహులపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా కూడాలో విలీనానికి అభ్యంతరాలు తెలపడంతో, జరిగిన ఐదు గ్రామ సభలలో కూడా అధికారులు కూడా ప్రజల అభిప్రాయాన్ని తెలియజేస్తూ, విలీనానికి తిరస్కరిస్తూ తీర్మానాలు చేశారు. ఈ గ్రామ సభల్లో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాలుగు రోజులుగా నిలిచిన తాగునీటి సరఫరా

ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తున్న మల్టీపర్పస్ సిబ్బంది

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేటలో కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు గత నాలుగు రోజులుగా నిలిచిపోయింది. మిషన్ భగీరథ పంప్‌హౌస్ వద్ద విద్యుత్ సమస్య తలెత్తడంతో భగీరథ నీరు గ్రామాలకు సరఫరా కావడం లేదు. శాయంపేటలో ఆరెపల్లి గ్రామం నుండి బోరు ద్వారా వాటర్ ట్యాంక్ కు ఎక్కించే మోటర్ కాలిపోవడం, కొత్త మోటర్ అమర్చకపోవడంతో అక్కడ నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తుతుంది. ఇటీవల అల్పపీడనద్రోణితో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా, త్రాగునీటి సమస్య తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ వాటర్ ట్యాంకర్ ద్వారా మల్టీ పర్పస్ సిబ్బంది పర్యవేక్షణలో ఇంటింటికి నీటిని సరఫరా చేయించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన సాయిబాబా పొదుపు మహిళా సంఘం సభ్యురాలు వల్పదాసు స్వరూప కుమారుడు ప్రశాంత్ (26) ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న తోటిసంఘం సభ్యులు మంగళవారం సందర్శించి ప్రశాంత్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘం సభ్యులు చిందం నిర్మల, సామల కవిత, బాసాని వనమాల, ధనలక్ష్మి, వంగాల రజిత, రాధాబాయి, శ్రీజ, రమ పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, తల్లులకు, గర్భిణీలకు అందించే పౌష్టికాహారాన్ని తీసుకొని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించాలని పరకాల సిడిపిఓ స్వాతి అన్నారు. మండలంలోని నూర్జహాన్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషక మాసం మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సిడిపిఓ పాల్గొని మాట్లాడారు. మనిషికి అవసరమైన శక్తిని అందించడంలో పోషకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని, గర్భిణీలు, బాలింతలు రోజువారి తీ సుకునే ఆహారంలో ఆకుకూరలు, పండ్లు, సంపూర్ణ పోషకాలు ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. క్యారెట్, బీట్రూట్, గుమ్మడి, ఆకుకూరలు తినడం వల్ల ప్రోటీన్లు, విటమిన్లు, ఫైబర్ ఖనిజాలు అందుతాయన్నారు.

అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, అంగన్వాడి టీచర్లు చెప్పే సలహాలు, సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని చెకప్ చేసుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజుల, అంగన్వాడి టీచర్ మోటే కవిత తదితరులు పాల్గొన్నారు.

కుడా విలీనంపై లాభనష్టాలు తెలియజేయాలి

నవతెలంగాణ-శాయంపేట



కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోకి మండలంలోని 8రెవెన్యూ గ్రామాలను విలీనం చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారని, విలీనంపై అధికారులు ప్రజలకు లాభ నష్టాలు తెలియజేయాలని బిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుడా పరిధిలోకి వెళ్లే గ్రామ ప్రజలకు కుడా అంటే ఏమిటో కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కుడాలో విలీనం చేయడం మూలంగా ఈ గ్రామాల్లోని ప్రజలకు కలిగే ప్రయోజనాలు, నష్టాల పై ప్రజలకు తెలియాల్సిన బాధ్యత కుడా అధికారులపై ఉందన్నారు. గ్రామ సభల్లో గ్రామ ప్రజలందరి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. శాయంపేట నియోజకవర్గం భూపాలపల్లిలో, డివిజన్ పరకాలలో, జిల్లా హనుమకొండ లో కొనసాగుతూ, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని అధికారులు నిదానంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సంఘం నాయకులు మారపల్లి సుధాకర్, నత్తి స్వామి, రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

సంచారజాతులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అల్పపీడనం ప్రభావంతో అతలాకుతలమైన సంచార జాతి గిరిజన కుటుంబాల పిల్లలకు ప్రేరణ ఫౌండేషన్ చొరవ సామాజిక వేత్తలను సహకారంతో సుజిత్‌నగర్‌లోని లెక్చరర్ కాలనీలోని బస్తీబడి సంచారజాతి కుటుంబాల పిల్లలకు ఆహారం అందించారు. గత రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కుడుస్తున్న వర్షాలకు ఈ ప్రాంతం జలమయమై తాత్కాలిక గుడిసెల్లోకి నీరుచేరి నిత్యావసర సరుకులు, వస్తువులన్నీ కూడా నీట మునిగిపోయాయి. ఈ పరిస్థితి చూసిన సామాజికవేత్తలు ముందుకు వచ్చి భోజనవసతికి సహకారం అందించినట్లు ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెళ్లి ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి, శ్రీలత రెడ్డి, సలహాదారులు కరెక్ట్ శంకర్‌రావు, కొండా రెడ్డి మల్లారెడ్డి, ఇంకా ఇతర సామాజిక వేత్తలు పాల్గొని గుడిసెవాసులకు ధైర్యం చెప్పారు. ఇకముందు కూడా వారి అవసరాలు తీర్చడానికి ప్రేరణ ఫౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

- సీపీఐ(ఎం) నాయకులు జంపాల రమేష్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రుణమాఫీ రైతులందరికీ వర్తింపచేయాలని సీపీఐ(ఎం) నాయకులు జంపాల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భేషరతుగా రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేస్తానని ఎన్నికల హామీఇచ్చి రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయడంలో అనేక షరతులు విధించడం మూలాన రుణమాఫీ కేవలం 40 శాతం మందికి అందిందన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాజీపేట తహశీల్దార్ బావుసింగ్‌కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో వేలాది మం ది రైతులకు రుణమాఫీ అందలేదని, ఎన్ని అవాంత రాలు ఎదురైనా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుకోవాలని ప్రభుత్వా న్ని కోరారు. రుణమాఫీ అయిన రైతాంగానికి తిరిగి పంటల రుణాలు బ్యాంకుల ద్వారా ఇప్పించాల్సిం ది గా ప్రభుత్వాన్ని కోరారు. బ్యాంక్ అధికారులు రైతు ల ను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాల్సిన బా ధ్యత ప్రభుత్వానిదేనన్నారు. సకాలంలోబ్యాంకులో రుణాలు ఇవ్వనట్లయితే ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు మదన్‌చారి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దర్గా ఉత్సవాల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రముఖ దర్గా ఉత్సవాలుగా పేరుగాంచిన దర్గా కాజీపేట లోని హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియబాని దర్గా ఉత్సవాల్లో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి దర్గా కాజీపేటలోని దర్గాకు వచ్చిన స్పీకర్‌కు దర్గాపీఠాధిపతి సయ్యద్‌షాగులాం అఫ్జల్ బియబాని (ఖుస్రూపాషా) తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా యంత్రాంగం తరఫున స్పీకర్‌కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో వెంకటేష్ పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. దర్గాను దర్శించుకున్న స్పీకర్ పీఠాధిపతి ఖుస్రూపాషా, ఇతర ప్రముఖులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాను దర్శించుకున్న వారిలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ అబూబక్కర్‌లు ఉన్నారు.



చాపర్తి ఆమరణ దీక్షకు సంఘీభావంగా బీసీజాక్ భారీ ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత తొమ్మిది రోజులుగా చాపర్తి కుమార్‌గాడ్గె చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా సోమవారం ఆలిండియా ఓబీసీ జేఏసీ ఆధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ విగ్రహం నుండి హనుమకొండ చౌరస్తా ములుగు రోడ్డు మీదుగా ఎంజీఎం వరకు భారీ ఎత్తున బీసీసంఘాలు ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సంఘాలు పాదయాత్రగా వెళ్లి చాపర్తి కుమార్ గాడ్గేను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేస్తూ కులగణన చేపడతామని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటాను కల్పిస్తామని చెప్పి హామీఇచ్చి మరిచారన్నారు. బీసీ సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు కోరుకునేది ఒకటే బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇప్పుడైనా స్పందించి బీసీ కులగణన చేపట్టేవిధంగా ప్రణాళిక ముందుకు తీసుకపోవాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్దఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, గొల్లపల్లి వీరస్వామి, పటేల్ వనజ, అరుణ, సద్గుణ, కోడిపాక దేవిక, క్రీడల ప్రసాద్, మాజీ కుడా చైర్మన్ సుందరరాజు యాదవ్, దరా జనార్దన్ గౌడ్, నలబోల అమర్, రవికుమార్, సంజయ్, అనిశెట్టి సాయితేజ, రాచకొండ ప్రవీణ్, ఐటమ్ నగేష్, సుజ్జి, స్వరూప, కాకతీయ యూనివర్శిటీ విద్యార్థి నాయకులు శరత్‌చంద్ర, నరేష్, కొండి కృష్ణగౌడ్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ చింతా ప్రవీణ్, రాజేష్ ఖన్నా, ప్రొఫెసర్ సారంగపాణి, ప్రొఫెసర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టి తీరాల్సిందే

కాంగ్రెస్ ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రజక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. హనుమకొండలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ స్మృతివనం బస్టాండ్ వద్ద దీక్ష చేస్తున్న కుమార్‌కు బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ముదిరాజ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పులి రజనీకాంత్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే బీసీల కుల గణన చేపట్టాలని కోరారు. బడ్జెట్లో రూ.20వేల కోట్లు కేటాయించకపోవడం బీసీలకు అన్యాయం చేయడమే అన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ సైతం బీసీలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సైతం బీసీలకు 10 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్య రాజకీయ ఉద్యోగ రంగాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, సాయిని రాజేందర్, క్రాంతికుమార్, సురేష్, జానకిరాములు, శ్రీనివాస్, రమేష్‌చారి, మహేష్, భీమ్ రాజు, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

1500 కిలోల భారీ లడ్డుతో బాల గణేష్‌కు నైవేద్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ నగరంలో ఎప్పుడూ లేని విధంగా హైదరాబాద్ బాలానగర్ ఖైరతాబాద్ ఉత్సవాలకు సమానంగా వారాహి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే బాల గణేష్ ఉత్సవాలకు 1500 కేజీలతో భారీ లడ్డును మూడు రోజులు నియమనిష్టలతో తయారు చేయించి గణపతికి నైవేద్యంగా సమర్పిస్తున్నామని వారాహి చారిటబుల్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ సూర్యదేవర తెలిపారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ వారాహి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 1500 కిలోల భారీ లడ్డును ఏర్పాటు చేస్తున్నామని దీనికి డోసల్ కాట్ వారు పూర్తి బాధ్యత ఖర్చుని భరించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని గణపతి దేవుడిని దర్శించుకుని భారీ లడ్డున వీక్షించాలని వారాహి చారిటబుల్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ దేవర కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, కోశాధికారి పూర్ణచందర్, ట్రస్ట్ మెంబర్ నాగ శృతి తదితరులు పాల్గొన్నారు.



టీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన వల్లకటి రాజ్‌కుమార్‌ను మంగళవారం హైదరాబాదులోని టిఆర్పిఎస్ భవనంలో మాజీ ఎంపీపీ, మాజీ సొసైటీ చైర్మన్, టిఆర్‌పిఎస్ నాయకులు బాసాని చంద్ర ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. పద్మశాలి కులస్తుల సంక్షేమానికి పాటుపడాలని, చేనేత కార్మికుల సమస్యల సాధనకు కృషి చేయాలని కోరారు. దీనిపై రాజ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గోషికే యాదగిరి, నిమ్స్ ఆర్ ఎం ఓ డాక్టర్ రమేష్, టిఆర్‌పిఎస్ మాజీ గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్, టిఆర్పిఎస్ నాయకులు నవీన్, గాజు శ్రీనివాస్, హరి పాల్గొన్నారు.



విధుల్లో అలసత్వం వహించవద్దు : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవా రం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేపట్టి విధుల్లో అలసత్వం వహించరాదన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల పనులను పరిశీలించారు. కాగా గత విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థుల భోజనంలో బల్లిపడిన సంఘటనకు నాటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మరమ్మత్తుల నిమిత్తం 20లక్షలు రూపాయలు మంజూరు చేయగా ఆ పనులన్నీ పూర్తి కావడంతో తనిఖీ చేసి నిధుల విడుదలకి విద్యాశాఖకు సిఫారసు చేశారు.పాఠశాల తరగతి గదులను, స్టోర్ రూంను తనిఖీ చేసి పాఠశాల రికార్డులను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో పైపెచ్చులు ఊడిపడడంతో అక్కడే ఉన్న పంచాయతీరాజ్ శాఖ డీఈ కి అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల నుంచి గది మరమ్మత్తుల కోసం ఎస్టిమేషన్ తయారు చేయాలని ఆదేశించారు. పాఠశాల సిబ్బందికి విధులపట్ల అలసత్వం వహించరాదని, విద్యార్థులకు న్యాయమైన ఆహారం అందించాలన్నారు. విద్యార్థుల ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.

విద్యార్థుల హాజరు ప్రగతి నివేదికలను పరిశీలించి విద్యార్థుల గై హాజరు ఎక్కువగా ఉండడంతో స్పెషల్ ఆఫీసర్‌ని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కూరలో నాణ్యత తక్కువగా ఉండడంతో రుచిగా ఉండేలా చూడాలని వంట సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, డీఈ రామలింగ చారి, ఏఈ రమేష్, జిసిడిఓ రజియా బేగం, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రమేష్, తహశీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్ పరామర్శలు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన నడిగట్టు బుచ్చయ్య, మాజీ ఎంపిటిసి చింతల భాస్కర్ తల్లి బుచ్చమ్మ, మైలారం కు చెందిన దూదిపాల సాంబరెడ్డి అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. శాయంపేట కు చెందిన వల్పదాసు ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మంగళవారం బాధిత కుటుంబాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఎమ్మెల్యే వెంట పరకాల ఏఎంసీ మాజీ అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, ప్రపంచ రెడ్డి, చంద్రమౌళి, శ్రీనివాస్, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్, రాము పాల్గొన్నారు.

వరద బాధితులకు ఒక రోజువేతనం విరాళం

నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎనలేని ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరిగి నిరాశ్రయులైన ఎంతోమంది ప్రజలకు చేయూతనందించేందుకు తెలంగాణ ఉద్యోగ జేఏసీలోని ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఒక రోజు మూలవేతనాన్ని సెప్టెంబర్ నెల వేతనంలో మినహాయించుకోవాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరడాన్ని హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ స్వాగతిస్తోందని అధ్యక్షులు ఆకుల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఊహించని విపత్తును ఎదుర్కొంటూ వేలకోట్ల నష్టాన్ని ఎదుర్కొంటున్నది. ప్రభుత్వ ఉద్యోగులు అందరం వరద బాధితులకు అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తాం. వీటన్నిటి దృష్టిలో ఉంచుకుని వరద బాధితులకు ఉద్యోగ సంఘాల జేఏసీ ఒక రోజు మూలవేతనం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నా మన్నారు.

ఆత్మకూరును మున్సిపాలిటీగా మార్చాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చాలని మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా జిల్లాలను, డివిజన్స్, మున్సిపాలిటీలు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు మండల కేంద్రం జనాభా పరంగా, అభివృద్ధి పరంగా మున్సిపాలిటీ కావడానికి అర్హత ఉందని ఆయన అన్నారు. పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గత ప్రభుత్వ హయాంలో మండల ప్రజలకు హామీ ఇచ్చి సంబంధిత ప్రపోజల్స్ పంపడం జరిగిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నైనా ఆత్మకూరుని మున్సిపాలిటీగా మార్చాలని దానికి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ చూపాలని ఆయన కోరారు. గతంలో వర్ధన్నపేటను అక్కడ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చొరవతో మున్సిపాలిటీగా ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు.

పౌష్టికాహార లోపంలేని సమాజాన్ని నిర్మిద్దాం

నవతెలంగాణ-ఆత్మకూరు



పిల్లల్లో పౌష్టికాహారం లోపం లేని సమాజాన్ని నిర్మిద్దామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ పద్మావతి పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, హెల్త్ డిపార్ట్మెంట్ సమన్వయంతో మైక్రో లెవెల్ ప్లానింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ జీరో టు 59 నెలలలోపు పిల్లలకి పౌష్టికాహార లోపం లేకుండా అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఎస్ ఎస్ ఎఫ్ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏఎస్ఎం లకు, ఆశ అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లల పౌష్టికాల్లో లోపాన్ని నివారించేందుకు వైద్యసిబ్బంది, అంగన్వాడి టీచర్లతో యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన, సిహెచ్ఓ జునేది, ఐసిడిఎస్ సూపర్వైజర్ నసీమా, హెల్త్ సూపర్వైజర్స్ కందకట్ల సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాం ఆన్‌లైన్ శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రామ్‌పై ఒకనెల వ్యవధి గల ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభించబడింది. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ స్పాన్సర్ చేసిన శిక్షణా కార్యక్రమాన్ని 2024 సెప్టెంబర్ 3 నుండి అక్టోబర్ 3 వరకు మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఎన్ఐటి వరంగల్ ద్వారా నిర్వహిస్తున్నారు. డాక్టర్ సతీష్‌కుమార్, సీనియర్ చీఫ్‌సైంటిస్ట్ ప్రొఫెసర్, అకాడమీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్, సెంట్రల్ సైంటిఫిక్ ఇన్స్ట్రు మెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ చండీగఢ్ డాక్టర్ సతీష్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి సంభాషించారు. ఈ కార్యక్రమంలో స ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి పాల్గొని కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎంఎంటిటిసి హెడ్ ప్రొఫెసర్ టి.కిషోర్ కుమార్ థీమ్స్, టాపిక్స్, రిసోర్స్ పర్సన్స్, ప్రోగ్రాం ఫలితాలపై క్లుప్తంగా పరిచయం చేస్తూ ప్రోగ్రామ్ ఫలితాలను హైలైట్ చేశారు. ఒక నెల ప్రోగ్రామ్‌లో ఉన్నత విద్య, కరికులం డిజైన్, టీచింగ్ లెర్నింగ్ అసెస్‌మెంట్, రీసెర్చ్, అకడమిక్ లీడర్‌షిప్ తదితర పది మాడ్యూల్స్ ఉంటాయని ఒక నెల శిక్షణా కార్యక్రమంలో 161 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొంటున్నారని చెప్పారు.

దర్గా కాజీపేటలో బోనాల జాతర

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దర్గా కాజీపేట్ లో వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లికి 9 వారాల తర్వాత గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు వాయు ప్రతిష్ట చేసి దర్గా లో నివసిస్తున్న గౌడ కులస్తులందరూ ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలందరిని సుభిక్షంగా ఉంచాలని వేడుకున్నారు.





రైతులను అవమానించే విధంగా ఎమ్మెల్యే వ్యాఖ్యలు

రంగయ్య చెరువు ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయి..

ముంపు ప్రాంత ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది.

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రంగయ్య చెరువు ప్రాజెక్టు పనులు 90 శాతం పనులు పూర్తయినాయని, రిజర్వాయర్ అవసరం లేదని, ఉన్న పనిని పూర్తి చేస్తే రైతులు సంతోషిస్తారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. మండలంలోని రంగయ్య చెరువు ప్రాజెక్టు పనులు మాజీ సీఎం చంద్రశేఖర్‌రావు, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావుల సహకారంతో పూర్తికావచ్చిన ప్రాజెక్టును రీ డిజైనింగ్ పేరుతో రిజర్వాయర్ నిర్మిస్తామని, రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శవయాత్రలు, దిష్టిబొమ్మల దహనం నా ప్రమేయం, పార్టీ ప్రమేయం లేకుండానే ముంపు ప్రాంతాల రైతులు, ప్రజలు నిర్వహించారు. ముంపు ప్రాంత ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇప్పుడున్న ప్రాజెక్టుతో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సమృద్ధిగా రెండు పంటలకు నీరు అందించామని తెలిపారు.

మీడియా ద్వారా పోలీసులను హెచ్చరించిన పెద్ది..

చట్టాలు మీకు ఎంత తెలుసో మాకు కూడా అంతా తెలుసు. పోలీస్ స్టేషన్‌లో సామాన్య ప్రజలు పోతే మీరు ఏ పార్టీ అని అడుగుతున్నారు. అవినీతి నియోజకవర్గంలో వెలిగిపోతుంది. పోలీస్ అధికారులు పార్టీ కార్యకర్తలను హింస పెడుతున్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే కూడా కేసులు, వార్నింగ్‌లు ఏంటని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, ప్రధాన కార్యదర్శి కోటిలింగా చారి, పీఏసీఎస్ డైరెక్టర్ మురళీధర్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మోహన్ రెడ్డి, శివాజీ, శ్రీనివాస్ గుప్తా, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, పార్టీ నాయకులు, ముంపు ప్రాంత గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాల నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తాం

రుణమాఫీ కాని రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

నవతెలంగాణ-నెక్కొండ



ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణమాఫీ కాని రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ కుటుంబ సభ్యుల నిర్ధారణ చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె. అనురాధ తెలిపారు. నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో వ్యవసాయ అధికారులు చేపడుతున్న రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాల నిర్ధారణ నమోదును ఆమె మంగళవారం పరిశీలించారు. పంట రుణమాఫీ పథకంలో కుటుంబ నిర్ధారణ చేయవల్సిన రైతులను అప్‌డేట్, అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులకు నష్టం వాటిల్లిన వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటలను సందర్శించారు. ప్రాథమిక పంట నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను అందజేయనున్నట్లు ఆమె చెప్పారు. మండల వ్యవసాయ అధికారి అడిగె నాగరాజు, ఏఈవో రాజీవ్ లోచన్ రైతులు పాల్గొన్నారు.

వార్డుల వారిగా ఓటర్స్ మ్యాపింగ్ చేపట్టాలి

జిల్లా పరిషత్ సీఈవో, ఇన్‌ఛార్జ్ డీపీవో రామ్ రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట



గ్రామాలలో వార్డుల వారిగా ఓటర్ జాబితాను ఆన్ లైన్ లో ఓటర్స్ మ్యాపింగ్ చేపట్టాలని జిల్లా పరిషత్ సీఈవో, ఇన్చార్జి డిపిఓ రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న ఓటర్స్ మ్యాపింగ్ ను ఆయన పరిశీలించారు. గ్రామాల వారిగా ఓటర్స్ మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం జోజిపేట, నారాయణతండా గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలోని పరిసరాలను, పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామాలలో వర్షాకాలంలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, జోజిపేట నారాయణ తండా పంచాయతీ కార్యదర్శి నరసింహ రాములు, తదితరులు పాల్గొన్నారు.

గర్భధారణలో సహాయపడే శాస్త్రీయ పద్ధతులపై అవగాహన



నవతెలంగాణ-కాశిబుగ్గ:

మహిళలకు మాతృత్వం అనేది వరం లాంటిదని స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ ఉషారాణి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఉషారాణి హాస్పటల్‌లో మ్యాన్‌కైండ్ ఫార్మా ఆధ్వర్యంలో మహిళలకు మాతృత్వం-అపోహలు, అభిప్రాయాలపై వివరించారు. గర్భధారణలో సహాయపడే కొత్త శాస్త్రీయపరమైన పద్ధతులపై మహిళలకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మొండాలతోగు రోడ్డు పనులు ముమ్మరం

యధావిధిగా రాకపోకలు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని విస్తారంగా కురిసిన తుఫాను వరద ఉధృతికి మొండాలతోగు వానలకు ప్రస్రాటూ తాడ్వాయి 163వ జాతీయ రహదారి కొట్టుకుపోయిన విషయం విధితమే. మంగళవారం పంచా యతీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశాల మేరకు నేషనల్ హైవే డిఈ కుమార్ స్వామి, ఆర్ అండ్ బి ఏఈ రామ్మూర్తిలు దగ్గర ఉండి రహదారి పనులు నిర్వహిస్తున్నారు. తాత్కా లిక పనులు అయిన తర్వాత తు ఫాన్ తగ్గిన అనంతరం శాశ్వతంగా 163వ జాతీయ రహదారిపై జల గలంచ, మొం డాల తోగు పనులు నిర్వహి స్తామన్నారు. ప్రస్తుతం రాక పో కలకు ఇబ్బ ందులు లేకుండా పను లు చేస్తు న్నారు. . ప్రస్రా సీఐ రవీందర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిలు ఎక్కడ రహదారి అవాంతరాల్లేకుండా పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టారు.

నీటమునిగే ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలి: సీపీ(ఐ)ఎం

నవతెలంగాణ-వరంగల్

గత మూడు రోజులుగా వరంగల్ నగరంలో విస్తారంగా కురుస్తున్నటువంటి వర్షాల కారణంగా నీట మునిగిన 35వ డివిజన్ మైసయ్య నగర్, 43 డివిజన్ లక్ష్మీపురం సీపీఐ(ఎం) కాలనీ, 32 డివిజన్ మల్లు స్వరాజ్యం నగర్ ప్రాంతాలను సందర్శించిన అనంతరం వరద బాధితులు, కాలనీవాసులతో సీపీఐ(ఎం) బృందం మాట్లాడారు. ఈసం దర్భంగా సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారం బాబులు మాట్లాడుతూ గుడిసె వాసులందరికీ పట్టాలిచ్చి పక్క గృహాలను నిర్మించాలని, వరదల వల్ల నష్టపో యిన టువంటి కుటుంబాలకు రూ.25 వేల ఆర్థిక సాయాన్ని అందించాలని వారిని సహాయక కేంద్రాలకు తరలించి ఆహారం అందించి దుప్ప ట్లను పంపిణీ చేయాలని, పేదలు వేసుకున్న గుడిసెల్లో మౌళిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కోసం ముందస్తు చర్యలు చేపట్టలేదని వాపోయారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, సీపీఐ(ఎం) రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు ధర్మారం సాంబమూర్తి, ఖిలా వరంగల్ సభ్యులు దుర్గయ్య, ఉదయ్, సీపీఐ(ఎం) నాయకులు బాబు, తోట మల్లయ్య, సింగారం ప్రకాష్, తాటిపాముల ఉదయశ్రీ, తాత, వెంకటలక్ష్మిలు పాల్గొన్నారు.

భారీ ప్రమాదాన్ని తప్పించిన ఆ ఇద్దరూ..

అప్రమత్తంగా వ్యవహరించిన రైల్వే కార్మికులు

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి :

మహబూబాబాద్ జిల్లా తాళ్లపూసపల్లి, ఇంటికన్నె ప్రాంతంలో వరద ఉధృతికి రైల్వే ట్రాక్ దెబ్బతిన్నదని అర్ధరాత్రి 12.00 గంటలకు గుర్తించిన ఆ ఇద్దరు రైల్వే కార్మికులు వేలాది మంది ప్రయాణీకుల ప్రాణాలను కాపాడారు. ఆదివారం అర్ధరాత్రి తాళ్లపూసపల్లి వద్ద రైల్వే ట్రాక్ మీది నుండి భారీ వరద వెళ్తుందని ట్రాక్‌మెన్ జగదీష్ గుర్తించాడు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో ఎస్ఎస్ఇ రాజమౌళి హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నాడు. ఇంటికన్నె వద్ద బ్రిడ్జి వాచ్‌మెన్ జి.మోహన్ వరద ఉధృతి, ట్రాక్‌పైకి వరద చేరుకోవడాన్ని గమనించాడు. ఇదే మార్గంలో తాళ్లపూసపల్లి వద్ద పెట్రోల్‌మెన్ గా వ్యవహరిస్తున్న వరుణ్, అనిల్‌లను సైతం అప్రమత్తం చేశారు. ఇంటికన్నె వద్ద పెట్రోలింగ్ మెన్ డి.రమేష్, ఎల్.నరేష్‌లు అప్రమత్తమై ఉన్నతాధికారులకు సమాచారం అందించి రైళ్లను నిలిపివేయడంలో కీలకపాత్ర పోషించారు. ఈమార్గంలో ఈప్రమాదానికి 40-45 నిమిషాల ముందు రెండు రైళ్లు ఈ మార్గంలో ప్రయాణించాయి. మహబూబాబాద్-వరంగల్ వైపు మణుగూరు ఎక్స్‌ప్రెస్, సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్‌లు వెళ్లడం గమనార్హం. ఈరెండు రైళ్లు వెళ్లిపోయాక రైల్వే ట్రాక్‌కు వరద పోటెత్తింది. దీంతో తాళ్లపూసపల్లి వద్ద రైల్వే ట్రాక్ కింద కంకర మొత్తం కొట్టుకుపోయి గాలిలో వేలాడింది. ఇంటికన్నె-కేసముద్రం మధ్య 4-5 ప్రాంతాల్లో ట్రాక్ కింద కంకర మొత్తం వరదకు కొట్టుకుపోయి గాలిలో తేలియాడింది. ఈ రెండు ప్రాంతాల్లో రైల్వే కార్మికులు అర్ధరాత్రి అప్రమత్తంగా విధులను నిర్వహించకపోతే భారీ ప్రమాదం సంభవించేది. రైల్వే ట్రాక్ కొట్టుకుపోయిన సమాచారం అందడంతో కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, నెక్కొండ తదితర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ రైళ్లను నిలిపివేయడంతో వేలాది మంది ప్రాణాలను ఈ కార్మికులు కాపాడారు. గతంలో స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ కొట్టుకుపోయిన సందర్భంలోనూ ఇద్దరు కార్మికులు భారీ ప్రమాదాన్ని అప్రమత్తంగా వుండి నిరోధించి వేలాది మంది ప్రాణాలను కాపాడిన విషయం విదితమే. నాడు ఆ ప్రమాదంలో భారీ ప్రమాదాన్ని నిరోధించిన ఒక కార్మికుడు రెండో లైన్ నుండి వచ్చే రైలు ఢీకొని మృతిచెందిన విషయం తెలిసిందే. రైల్వే ట్రాక్‌పై అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో విధులను అప్రమత్తంగా వుండి విధులను నిర్వహించిన రైల్వే కార్మికులు అభినందనీయులని ప్రశంసలు వస్తున్నాయి.

భారీ వర్షం..మత్తళ్లతో భారీ వరద..

మహబూబాబాద్ జిల్లా తాళ్లపూసపల్లి, ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడానికి రికార్డు స్థాయిలో వర్షపాతం కురియడమే కాకుండా పరిసర మండలాల్లోని చెరువులకు మత్తళ్లు పడి భారీ వరద రైల్వే ట్రాక్‌ను ముంచెత్తింది. దీంతో తాళ్లపూసపల్లి వద్ద రైల్వే ట్రాక్ కిందనున్న కంకర సుమారు 80-100 మీటర్లు కొట్టుకుపోయింది. మహబూబాబాద్ శివారులోని అయోధ్య చెరువు తెగిపోవడంతో భారీ వరద తాళ్లపూసపల్లి రైల్వే ట్రాక్‌ను ముంచెత్తింది. దీంతో ట్రాక్ ధ్వంసమైంది. ఇదిలావుంటే కేసముద్రం, నెక్కొండ, చింతనెక్కొండ, అలంకానిపేట, తోపనపల్లి, కోరుకొండ, వెంకటగిరి పరిసర ప్రాంతాల్లోని చెరువులన్నింటికీ మత్తళ్లు పడడంతో భారీ వరద ఇంటికన్నె-కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ తీవ్రంగా దెబ్బతింది. 5 ప్రాంతాల్లో భారీగా వరద తాకిడికి రైల్వే ట్రాక్ కింద కంకర మొత్తం కొట్టుకుపోయి గాలిలో వేలాడింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు రైళ్లను ఎక్కడికక్కడ నిలిపివేశారు. సోమవారం మధ్యాహ్నం నుండి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మరమ్మత్తు పనులను వేగవంతం చేశారు.

ట్రయల్ రన్ విఫలం..

దెబ్బతిన్న ట్రాక్‌ను పునరుద్ధరించి మంగళవారం ఉదయం నాటికే రైళ్ల రాకపోకలను పునరుద్ధరించాలని రైల్వే ఉన్నతాధికారులు భావించి ఉదయమే ఒక రైలును ట్రయల్ రన్‌గా నడపగా, మరమ్మతులు చేసిన స్థలంలో మళ్లీ ట్రాక్ దెబ్బతింది. దీంతో యుద్ధప్రాతిపదికన సుమారు 300-400 మంది కార్మికులతో పనులు చేపట్టారు. ఒకవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడం, మరోవైపు వరద ఉధృతి తగ్గిపోవడంతో పనులు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం సాయంత్రం నాటికి ఒక్క ట్రాక్‌నైనా పునరుద్ధరించి రైళ్లను నడిపించడానికి అధికారులు, కార్మికులు యుద్ధప్రాతిపదికన శ్రమిస్తున్నారు. ఈ రైల్వే లైన్ దెబ్బతినడం వల్ల దక్షిణ మధ్య రైల్వే తీవ్రంగా నష్టపోయింది. గత మూడురోజులుగా రైళ్ల రాకపోకలను నిలిపివేసి, పలు రైళ్లను దారిమళ్లించి నడుపుతుండడంతో ప్రయాణీకులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు.

పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సత్యశారద



మార్వాడీ మందిర్, కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునరావాస కేంద్రాల్లో ముంపు బాధితులకు పరామర్శ..

నవతెలంగాణ-వరంగల్

పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితులు విడిచి వెళ్ళకూడదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత నేపథ్యం లో పోతన రోడ్‌లో గల మార్వాడి మందిర్‌తో పాటు కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న ముంపు బాధితులను కలెక్టర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి వారితో మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి, వరద నీరు తగ్గే వరకు ఈ కేంద్రాల్లోనే ఉండాలని కోరారు. అధికారులు కల్పించిన సౌకర్యాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకొని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు చేరిన ఎన్‌టీఆర్‌నగర్, సాయినగర్, కాలనీ బృందావన్ కాలనీ, సంతోష్‌మాతా కాలనీవాసులకు పోతనరోడ్ లోగల రాందేవ్ సచ్‌దేవ్ మార్వాడి మందిర్‌లో ఆశ్రయం కల్పించామని, డికే నగర్, ఎన్ఎన్‌నగర్‌లకు చెందిన ముంపు భాదితులు కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆశ్రయం ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో బల్దియా ఆధ్వర్యంలో మంచి నీటి సౌకర్యం, అల్పాహారం, భోజనం అందజేయడంతో పాటు దుప్పట్లను అందించామని, అనారోగ్యం బారిన పడకుండా ఉండటానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాతావరణ శాఖ ముందస్తు సమాచారం మేరకు ఈనెల 5న మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పరిస్థితులు చక్కబడే వరకు ప్రజలు పునరా వాస కేంద్రాలు విడిచి వెళ్లకూడదని, పరిస్థితులు చక్కబడే వరకు అక్కడే ఉండాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ సొంత గృహాలకు వెళ్ళే క్రమంలో బాధితులకు ప్రభుత్వం తరఫున నిత్యావసర సరుకులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో బల్దియా సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, తహసీల్దార్‌లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌కు 'దొంతి' మొఖం చాటు..

నర్సంపేటలో నిరాధరణ..సాధారణంగా సాగిన పర్యటన..

ఆపింది లేదు..ఆగింది లేదు..చెయ్యి ఊపింది లేదు..

తొంగి చూడని అధికార పార్టీ శ్రేణులు

సర్వత్రా చర్చనీయం.. పలువురు విస్మయం..

నవతెలంగాణ-నర్సంపేట



భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి నర్సంపేటలో నిరాధారణ ఎదురైంది..ఖమ్మం, డోర్నకల్, మహబుబాబాద్‌ల పర్యటన ముగించుకొన్న సీఎం రేవంత్ రెడ్డి తిరిగి హైదరాబాద్‌కు హెలికాప్టర్ మీదుగా వెళ్లడానికి వాతవరణం సహకరించకపోవడంతో రోడ్డు మార్గంలో వెళ్లడానికి అధికారులు రూట్ మ్యాప్‌ను మార్చారు. మహబూబాబాద్‌లో ప్రెస్ మీట్ తదనంతరం గూడూర్, నర్సంపేట, వరంగల్ మీదుగా సీఎం హైదరాబాద్‌కు కాన్వాయ్ ద్వారా చేరుకున్నారు. వర్షం కారణంగా రోడ్డు మార్గంలో తిరిగి వెళ్లడానికి పోలీసు యంత్రాంగం మంగళవారం ఉదయం నుంచే భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ సత్యశారద, వివిధ జిల్లా ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అప్పటికప్పుడు ఆర్అండ్‌బీ ఇంజనీరింగ్ అధికారులు పలు చోట్ల రోడ్ల మరమ్మత్తు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే సీఎం పర్యటనకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరో సారి మొఖం చాటడం చర్చనీయాశంగా మారింది.. సీఎం పర్యటనలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాగా నర్సంపేట ఎమ్మెల్యే కానరాకపోవడం పలువురు విస్మయానికి గురైయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టాక ఇప్పటిదాకా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యక్షంగా కలువలేదని అపవాదు ఉంది. ఇటీవల వరంగల్ పర్యటకు వచ్చిన రేవంత్ రెడ్డిని కలువకపోగా అధికారిక సమీక్షా సమావేశంలో కూడా ఎమ్మెల్యే హాజరుకాకపోవడం అప్పట్లో హాట్ టాపిక్‌గా నిలించింది. కాంగ్రెస్‌లో సినియర్ అయిన తనకు మంత్రి పదవీ ఇవ్వలేదని దొంతి అలకవహించి సీఎం రేవంత్‌కు మొఖం చాటేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. సాధారణంగా ముఖ్యమంత్రి ఎవరైనా నియోజకవర్గానికి వచ్చినప్పుడు ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు స్వాగతం పలికి సమస్యలను దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరే ఆనావాయితీ ఉండేది. ఇక్కడ సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యే అయి ఉండి కూడా ముఖ్యమంత్రికి స్వాగతం కాదు కదా కనీసం మొఖం చూపించిన దాఖలాలు లేకపోవడం పలువురిని విస్మయానికి గురిచేసింది. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా సీఎం కాన్వాయిని తొంగి చూడలేదు. సీఎం రేవంత్ రెడ్డి రాక కోసం సాధారణ ప్రజలు దారి వెంట గంటల తరబడి ఎదురు చూసి వెళ్లే వరకు నిల్చోవడం కనిపించింది. ఇటివల భారీ వర్షాలకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్న ప్రాంతాన్ని సీఎం సందర్శించి నష్టపోయిన రైతులను పరమార్శించలేదు. కనీసం ఎక్కడ ఆగింది లేదు..దారి వెంట ఉన్న జనానికి చెయ్యి ఊపి అభివాదం చేసింది లేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ముఖ్యమంత్రికి నిరాధరణ ఎదురుకావడం రాష్ట్రంలోనే ప్రప్రథమంగా చెప్పుకోవచ్చని పలువురు చర్చించుకోవడం కనిపించింది. ఇదిలాగే సాగితే రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



మట్టి గణపతిలనే పూజించాలి

పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల విని యోగం వల్ల జల వనరులు కా లుష్యానికి గురవుతున్నాయని, అం దుచే కృత్రిమ రంగులు, రసా య నాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్. మహేందర్‌జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌ఛార్జ్ సంపత్‌రావులతో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణంపై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతిలను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశాలతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమవుతుందన్నారు. మట్టి తో వినాయక విగ్రహాలు తయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎం సుభాష్ నాయక్, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిపిఆర్ఓ రఫిక్ పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ -తాడ్వాయి

తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ అధికారులు మంగళవారం పలు ముంపు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. తహసీల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి అల్లం అప్పయ్య, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఎంపీఓ జాల శ్రీధర్ రావు లు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశాల మేరకు విద్యుత్, వైద్య, ఫైర్ శానిటేషన్ అధికారులతో కలిసి మండలంలోని ఎల్బాక, పడిగాపూర్ గ్రామాలను సందర్శించి, పరిశీలించారు. అక్కడి గ్రామ పెద్దలు గ్రామస్తులతో కలిసి మాట్లాడి వర్షం పెరిగి వరదలు పెరిగినట్లు అయితే వెంటనే సమాచారం అందించాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లను నిర్వహించి 237 మందిని పరీక్షించారు. వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని ఎలాంటి ఎమర్జెన్సీ ఉన్నా సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్య క్రమంలో స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, స్థానిక ఎస్సై శ్రీకా ంత్ రెడ్డి, ఎంపీఓ జాల శ్రీధర్ రావు, గ్రామ పెద్దలు కాక లిం గయ్య, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, విద్యుత్, ఫైర్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ
బుధవారం | సెప్టెంబర్ 04, 2024 | www.navatelangana.com

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలపై పట్టు సాధించేంతవరకు ఉపాధ్యాయులు నిరంతర కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. నవంబర్‌లో జాతీయ వ్యాప్తంగా నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే-2024లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రణాళిక రూపకల్పనపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లావిద్యాశాఖ అధికారులు వివిధ సంక్షేమ పాఠశాలల,ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు మంగళవారం గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో-2024 పరీక్ష నిర్వహించనున్న 3,6,9 తరగతుల విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను పెంపొందించడానికి ప్రత్యేక దృష్టిపెట్టాలని, దాని కనుగుణంగా ప్రశ్నాపత్రాలను రూపొందించి ప్రతివారం చివరిరోజున స్లిప్ టెస్ట్ నిర్వహించాలన్నారు. అందుకు విద్యార్థులు సిద్ధమయ్యేలా ముందుగా సబ్జెక్టు వారిగా క్వశ్చన్ బ్యాంక్ తయారు చేసి వారికి సంపూర్ణ అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థికి అర్థమయ్యే రీతిలో ప్రశ్నాపత్రం రూపొందిస్తూ సమాధానాలను రాబట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు.

మల్టిపుల్‌ఛాయిస్ వంటివి ఉపాధ్యాయులు తయారుచేసి విద్యార్థులకు అవగాహన పరచాలన్నారు. నిరంతర సాధన తోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అందుకు ప్రణాళికబద్ధంగా తరగతి బోధన, అభ్యసన ఫలితాల సాధన, నిరంతర మూల్యాంకనంలను కొనసాగించవలసిన అవసరం ఉందన్నారు. విద్యలో విద్యార్థికి మెలకువలు నేర్పించాలని విద్య పై పట్టు సాధించే విధంగా సంసిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, విద్యాశాఖ అధికారి రాము,అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, అన్ని సబ్జెక్టుల జిల్లా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

బాణాపురంలో సీసీ రోడ్డు, డ్రైనేజీని ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) నాయకులు పందిళ్ల కళ్యాణి, పల్లెల లలిత



నవతెలంగాణ-జనగామ

పట్టణంలోని 5 వార్డు బాణాపురంలో సీసీ రోడ్లు డ్రైనేజీ లను నిర్మించాలని సీపీఐ(ఎం)పట్టణ నాయకులు పందిళ్ల కళ్యాణి, పల్లెల లలితలు డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో ఇందిరమ్మకాలనీ 5వ వార్డు బాణాపురంలో మంగళవారం సీపీఐ(ఎం) పట్టణకమిటీ ఆధ్వర్యంలో వార్డు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పందిల్ల కళ్యాణి, పల్లెలలలిత మాట్లాడు తూ జనగామ పట్టణంలో (స్లం ఏరియా) మురికి ప్రాంతంగా జనగామ పట్టణానికి దూరంగా ఉన్నటువంటి బాణాపురంలోని ప్రజల సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. వార్డుల్లో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుందన్నారు. కాలనీల్లో రోడ్లన్నీ గుంతలు ఏర్పడి మురికి నీరు చేరిందన్నారు. దీంతో దోమలు పందుల బెడద అధికమయ్యాయి అన్నారు. వీటి ద్వారా దోమలు అధికమై ప్రజలు డెంగ్యూ వైరల్ జ్వరాల బారిన పడుతున్న పరిస్థితి ఉందన్నారు. కౌన్సిలర్, చైర్మన్, పాలకులు వార్డు అభివృద్ధిని పట్టించుకోకుండా వార్డులలో ఎక్కడ చెత్త అక్కడనే ఉండడంవల్ల కాలనీ లో మురికి నీరు రోడ్డు గుంతలుగా మారిపోయిన పిచ్చి మొక్కలు మొలసిన ఎక్కడికక్కడ చెత్తచెదారం ఉండటంవలన దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాలనీలలో సిసి రోడ్లు సైడ్ ర్యాలీలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ పరిస్థితుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారని అలాగే చెత్తను వెంట వెంటనే తొలగించాలని కోరారు. లేకుంటే ప్రజలు మహమ్మారి డెంగ్యూ మలేరియా రోగానపడే ప్రమాదం ఉందన్నారు. ప్రజారోగ్యంపై అధికారులు దృష్టి పెట్టకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, వార్డు సభ్యులు శ్రీపతి మమత, శీను, మహేందర్, ఉపేంద్ర, కుడికాల సువర్ణ, బిల్లా విజయ, సోమయ్య, కుమారి రేణుక తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికే పొలంబాట

- విద్యుత్ శాఖ డీఈ లక్ష్మినారాయణ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘణపురం



రైతుల సమస్యలను పరిష్కారం కోసం రైతు పొలం బాట కార్యక్రమం అన్ని విద్యుత్ శాఖ డిఈ లక్ష్మి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వడ్డిచర్ల సబ్ స్టేషన్, వనపర్తి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రైతుల వ్యవసాయ క్షేత్రం లో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏడిఈ అనిల్ కుమార్, ఏఈ శంకరయ్య, ఎల్ఐ నర్సింహ్మ స్వామి, లైన్ మెన్ భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ వైద్యుడిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యుడు వెంకటేశ్వర్లు సస్పెండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఉత్తర్వులు జారీచేశారు. సీజనల్ వ్యాధులబారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ గతనెల 4 నుండి నేటి వరకు వెంకటేశ్వర్లు విధులకు హాజరు కాకపోవడంతో కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 2న జిల్లా కలెక్టర్ ఆసుపత్రిని తనిఖీ చేయగా సిహెచ్‌సీ వైద్యుడు వెంకటేశ్వర్లు విధులకు గైరాజరయ్యారని తేలడంతో పాటు మంగళవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆసుపత్రిని సందర్శించి తనిఖీచేయగా సిహెచ్ పరిధిలో వైద్యులు ఎవరు లేకపోవడంతో గైర్హాజరైన వైద్యులను సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరింది. వెంకటేశ్వర్లు విధుల్లో లేకపోవడంతో సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ చైర్మన్‌కు సస్పెండ్ ఉత్తర్వులను అందజేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేసే వైద్యుల ను ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.



భారీ వర్షాలతో జనగామ జిల్లాలో అపార నష్టం









నవతెలంగాణ-జనగామ

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జనగామలో అపార నష్టం జరిగింది. పలు చెరువు కుంటలు కు గండిపడడమే కాకుండా పలు రోడ్లకు గండ్లు పడ్డాయి. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. జిల్లాలోని పలు గ్రామాలలో వందల ఎకరాల్లో పంట పొలాలు మునిగాయి. అత్యధికంగా కొడకండ్ల జాఫర్ గాడ్ మండలాలలో అధిక నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. ఆది సోమవారాలలో జిల్లాలో అత్యధిక వర్షం కురిసింది. ఆదివారం జిల్లాలో కొడకండ్ల మండలంలో 272.6, జఫర్‌గడ్ మండలంలో 150.6 మిమీ అత్యధిక వర్షపాతం నమోదయింది. జిల్లాలో ఇప్పటివరకు 964 మిమీ వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో గండ్లుపడ్డ రోడ్లు గుంతలు పూడ్చడానికి రూ.6.49కోట్ల నిధులు అవసరం పడనున్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

56 రోడ్లకు గండ్లు, గుంతలు...మరమ్మతుకు రూ.6.32 కోట్లు

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో మొత్తం 56 రోడ్లకు గండ్లు, గుంతలు పడ్డాయి. దీంతో ప్రజా రవాణా కు తీవ్ర అంతరాయం వాటిల్లు తుంది. వీటిలో ప్రధానంగా ఆర్ అండ్ బి కింద ఉన్న 7 రోడ్లకు గండ్లు పడగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని 49 రోడ్లకు గండ్లు గుంతలు ఏర్పడ్డాయి. వీటిలో ప్రధానంగా ఆర్ అండ్ బి పరిధిలోని జనగామ నుండి హుస్నాబాద్ కు వెళ్లే రూట్‌లో గానుగు పహాడ్ వడ్లకొండ వాగు పైన వేసిన తాత్కాలిక రోడ్డు కు గండి పడింది. దీంతో అటువైపుగా వెళ్లే పలు గ్రామాలు తండాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అలాగే లింగాల ఘనపూర్ మండలంలోని జనగామ పాలకుర్తి రూట్‌లో కుందారం బైపాస్ రోడ్డు పూర్తిగా తెగిపోయింది. అలాగే రఘునాథ్‌పల్లి మండల కేంద్రం నుండి నర్మేట మండల కేంద్రానికి వెళ్లే రోడ్డులో ఖిలాషాపూర్ వద్ద గండి పడింది. అలాగే జాఫర్ గాడ్ నుండి సూరారం వెళ్లేరోడ్డు పూర్తిగా దెబ్బతింది. వీటితోపాటు పిఆర్ పరిధిలోని పలు రోడ్లు దెబ్బతిని పూర్తిగా గుంతల మయమయ్యాయి. వీటి తాత్కాలిక మరమత్తు కోసం ఆర్‌అండ్‌బీ పరిధిలోని రోడ్లకు రూ.2 కోట్ల 81 లక్షలు, పిఆర్ పరిధిలోని రోడ్ల తాత్కాలిక మరమతుకు రూ.3.49 కోట్లు వ్యయంకానున్నట్లు సంబంధిత అధికారులు అంచనా వేశారు.

పలు చెరువుకుంటలకు బుంగలు.. కొట్టుకపోయిన మత్తళ్లు ..

జిల్లాలోని చెరువు కుంటలు నిండి మత్తల్లు పోస్తున్నాయి. అధిక వర్షాలతో పలు చెరువులకు బుంగలు పడ్డాయి. అలాగే జాఫర్ గాడ్ మండలంలోని సూరారం గ్రామంలోని నక్కల పెళ్లి కుంట కు గండిపడగా అదే మండలంలోని తమ్మడపల్లి గ్రామ ఊరు చెరువుకు బుంగ పడింది. అలాగే పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామం కాకయ్యకుంటకు బుంగ పడింది. అధిక వర్షాలు కురవడంతో జిల్లాలోని సుమారు 10 చెరువుకుంటలకు బుంగలు, గండ్లు పడినట్లు అధికారులు తెలిపారు.

400 ఎకరాల్లో నీటి మునిగిన పంట...

గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో సుమారు 400 ఎకరాలకు పైగా పంట నీట మునిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాల్లో తేలింది. ఇందులో 165 ఎకరాల్లో పత్తి, 235 ఎకరాల్లో వరి మునిగినట్లు అధికారులు తెలిపారు. ఇందులో అత్యధికంగా జాఫర్గడ్, కొడకండ్ల మండలాల్లో పంట నీట ముడిగినట్లుగా అంచనా

27 పశువుల మృతి -దెబ్బతిన్న 30 ఇండ్లు...

జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు పలు గ్రామాలలో 27 పశువులు మత్యువాత పడ్డాయి. 30 ఏళ్ల తాత్కాలికంగా దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు.

సత్వర చర్యలకు కలెక్టర్ ఆదేశం....

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలకు ఎలాంటి అంతరాయం కలవకుండా ఉండేందుకు సత్వర చర్యలు తీసుకునేలా అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు జిల్లా లోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు అక్కడికక్కడే సంబంధిత అధికారులను చర్యలకు ఆదేశిస్తున్నారు. రైతులకు తో పాటు ప్రజారవానకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునేలా ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖలను అప్రమత్తం చేశారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆదర్శ పాఠశాల వసతిగృహంలో విద్యార్థులకు విద్యుత్తు సమస్య కలగకుండా పూర్తిస్థాయిలో మరమత్తులు చేయడంలో ఎందుకు జాప్యం అవుతుందని విద్యుత్తు అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం మండలంలో నమిలిగొండ శివారులోని ఆదర్శ పాఠశాల వసతి గృహన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అందుబాటులో లేని విద్యుత్తు అధికారుల తీరుపట్ల సహనం వ్యక్తం చేశారు. విద్యుత్తు ఉన్నతాధికారులతో ఫోన్ మాట్లాడి హెచ్చరించారు. తక్షణమే విద్యుత్తు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అదేవిధంగా వసతి గృహానికి వెళ్ళే దారిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి ఆదేశించారు. అనంతరం డివిజన్ కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. వైద్యులు అందిస్తున్న సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి జ్వరసూచనలు ఉన్నా నిర్లక్ష్యం వహించకుండా వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులో ఉన్నాయని, తగు మందులు ఉన్నాయని తెలిపారు. వైద్యులు విధినిర్వహణలో చురుగ్గా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీపీఓ స్వరూపరాణి, డీఎస్ఓ గౌసియాబేగం, సెక్టోరియల్ అధికారి రమేష్, డీఎల్పీఓ వెంకటొరెడ్డి, ఎంపీడీఓ మధుసూధన్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, జేసుమణి, వసతి గహా ఇంచార్జీ స్వప్న, వార్డెన్ అనూష, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల విశిష్టతను తెలిపేందుకు డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రిజర్వ్‌బ్యాంక్ ఏర్పడి 90 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న శుభ తరుణంలో జాతీయస్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలోని డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ క్విజ్ కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఆర్బీఐ నిర్వహిస్తున్న క్విజ్ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.10 లక్షలు, ద్వితీయ బహుమ తిగా రూ.8లక్షలు, తృతీయ బహుమతిగా రూ.6 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు సెప్టెంబర్ 17లోపు **www.rbi90quiz.in** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సెప్టెంబర్ 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు పోటీపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలను సంబంధిత కళాశాలల నిర్వాహకులకు అందజేస్తామని అందుకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు.



మట్టి గణేష్ విగ్రహాలనే పూజకు వినియోగించాలి

- పర్యావరణ కాలుష్య నియంత్రణకు సహకరించాలి
- కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ విజ్ఞప్తి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వినాయక చవితి పండుగ పురస్కరించుకొని ప్రజలు మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని కాలుష్య నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలని వినియోగించాలని రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాలతో ఉన్న ప్రతిమలని వినియోగించరాదన్నారు. జలవనరులు, జీవరాశులు కాలుష్యానికి గురవుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించిచెరువులను, జల వనరులు కలుషితం కాకుండా చూడాలని, జలజీవరాశులను కాపాడుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 8అంగుళాల మట్టి గణపతి ప్రతిమలను కాలుష్యం మండలి అందించనున్నదని జిల్లాకు 2 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారిని ఆర్. సునీత, సిబ్బంది పాల్గొన్నారు .

నేడు ద్విచక్ర వాహనాల వేలం

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పలు నేరాల్లో పట్టుబడిన ఆరు వాహనాలను ఈనెల 4న నేడు బుధవారం పాలకుర్తి లో గల ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బహిరంగ వేలం వేస్తున్నామని పాలకుర్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సీఐ బి సంతోష్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని వాహనాలను కొనుగోలు చేసుకోవాలని సూచించారు.

బస్సును ఢీకొట్టిన లారీ... అక్కడికక్కడే ముగ్గురి మృతి

- వావిలాల రోడ్డు ప్రమాదం పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల వివరాలను సేకరించిన ఎమ్మెల్యే
- ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించేందుకు చర్యలు
- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే
- మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆదేశాలు
- ఆసుపత్రిలో అందుబాటులో లేని వైద్యులపై ఆగ్రహం
- విధులకు గైరాజరైన వైద్యాధికారులను సస్పెండ్ చేయాలి
- వైద్యాధికారుల గురించి కలెక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు







నవతెలంగాణ-పాలకుర్తి

మూలమలుపు ముగ్గురిప్రాణాలు తీసింది. బస్సు ఎక్కిన అరగంటలోనే మృత్యు ఒడిలోకి... మూలమలుపు వద్ద మృత్యువుల ఆర్టీసీ బస్సుపైకి దూసుకు వచ్చిన లారీ.... ఆ క్షణంలో ఏం జరిగిందో అర్థం కాని పరిస్థితి. అర నిమిషమైతే ప్రాణాలుదక్కేవి. బస్సుఎమర్జెన్సీ డోర్ వద్ద లారీ ఢీకొట్టడంతో మృత్యువు ఒడిలోకి ముగ్గురు ఆహాకారాలతో బస్సులో ప్రయాణికులు. ఈ సంఘటన మంగళవారం ఉదయం 8:30 సమయంలో మండలంలోని వావిలాల సబ్ స్టేషన్, రైస్ మిల్ సమీపంలో జరిగింది. ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురుమృతి చెందారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పాలకుర్తి నుండి 8 గంటల సమయంలో ప్రయాణికులతో బయలుదేరిన ఆర్టీసీ బస్సును వావిలాల గ్రామ శివారులో గల సబ్ స్టేషన్, రైస్ మిల్లు మధ్య గల మూలమల్లపు వద్ద తొరూర్ నుండి పాలకుర్తి వైపు వస్తున్న లారీ ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్రగాయాలు కావడంతో పాటు బస్సులోనే ఇద్దరు మృతి చెందారు. మరొకరు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు. గాయాలైన మరోముగ్గురు ప్రయాణికుల కు పాలకుర్తిలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించారు. క్షతగాత్రుల్లో ఒకరి తలకు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమానంఢ్ల ఝాన్సీరెడ్డిలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం వద్ద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కండక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యుల వివరాలతో పాటు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నిత్యం రోగులతో రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించకుండా గైరాజరైన వై ద్యులందరినీ సస్పెండ్ చేయాలని ఆదేశించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం లేదని తెలిపారు. ఎంత మంది తనిఖీలు చేసిన వైద్యులు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గైరాజలైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలని, 24 గంటలు ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌ను కోరారు.


పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించకుండా డిప్యూటేషన్ పేరుతో జనగామ ఎంసిహెచ్, మెడికల్ కళాశాలలో విధులు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. వైద్యులను ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకొని నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు దష్టి పెడతానని తెలిపారు. బస్సును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో మతి చెందిన మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్షల ఎక్స్‌గ్రేషియా అందించేందుకు, క్షతగాత్రులకు సహాయం అందించేందుకు కషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి వైద్యులు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రుల కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, వైద్యులు స్ఫూర్తి స్పందన, ఉషారాణి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన గూడూరు వాసులు

నవతెలంగాణ-పాలకుర్తి

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ను మంగళవారం హైదరాబాదులో గల ఆయన నివాసంలో గూడూరు గ్రామానికి చెందిన డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య చుక్కారామయ్య ఫౌండేషన్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలో కోదండరాం పాత్ర మరువలేనిదన్నారు. సకల జనులను ఐక్యం చేసి తెలంగాణ సాధన ధ్యేయంగా తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉండే విధంగా కోదండరాం కృషి చేశాడని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం పార్టీలకతీతంగా రాష్ట్ర జేఏసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో రాజీలేని పోరాటం చేసి ఆంధ్ర పాలకులకు ఎదురొడ్డి నిలిచాడని తెలిపారు. గత పాలకులు ఉద్యమకారులను విస్మరించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ప్రాధాన్యత నిస్తూ పెద్దల సభకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రొఫెసర్ కోదండరాం మరిన్ని పదవులు చేపట్టాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ బెల్లీ దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ అనుములమహేందర్, పూజారి ఉమామహేష్, డాక్టర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆర్థికసాయం అందజేత

పీఏసీఎస్ చైర్మెన్ విజ్ఞన్‌రావు



నవతెలంగాణ-రేగొండ

నిరుపేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో చదువుతున్న విద్యార్థిని జూపక ప్రతిభకు ఉన్నత చదువుల నిమిత్తం ఆర్థికసాయం అందజేసినట్టు పీఏసీఎస్ చెర్మెన్ నడిపెల్లి విజన్‌రావు తెలిపారు. గోరికొత్తపల్లి మండలం దామరంచపల్లి గ్రామానికి చెందిన జూపక ప్రతిభ ఎంబీఏ చదువుతోంది. ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేదు. విషయం తెలుసుకున్న విజ్ఞన్‌రావు మంగళవారం వారి గ్రామానికి వెళ్లి ప్రతిభకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థులు మంచి చదువులు చదివి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బోట్ల మధుసూదన్, గ్రామ మాజీ సర్పంచ్ నీలా నీలంబరం, సాయిని ముత్యం, రూపిరెడ్డి భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు గీష్మంత్ ఎంపిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన విద్యార్థి తిర్రి గ్రీష్మంత్ ఎంపికయ్యాడు. గ్రీష్మంత్ రేగొండ మం డలంలోని గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. కాగా ఈనెల 1న హన్మకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలో పాల్గొని విజయం సాధించాడు. దీంతో ఈనెల 13న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో గ్రీష్మంత్ పాల్గొననున్నట్లు అతని తల్లిదండ్రులు మంగళవారం తెలిపారు. గ్రీష్మంత్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందలు తెలిపారు.

వల్లెంకుంట కార్యదర్శి నరేష్‌కు ఘన వీడ్కోలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



వల్లెంకుంట గ్రామపంచాయతీ కార్యదర్శి కర్ణకంటి నరేష్‌కు ఘన వీడ్కోలు పలికారు. గత ఐదు సంవత్సరాలు మండలంలోని వల్లెంకుంట గ్రామంలో విధులు నిర్వహించి ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా రేగొండ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వల్లెంకుంట గ్రామంలోని రెడ్డిగాండ్ల సంఘం, పద్మనాయక వెలమ సంఘాలు, గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం, మున్నూరు కాపు సంఘం, రజక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలి కార్మిక సంఘం, అంబేద్కర్ యువజన సంఘం, ఇతర కుల సంఘాలు ప్రజలందరూ కలిసి మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్‌రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, కొయ్యూరు వల్లెంకుంట, శాలపల్లి రెడ్డి గాండ్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో పోషణ మాసోత్సవాలు

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. సీడీపీఓ అవంతి హాజరై మాట్లాడుతూ... 11 నుంచి 18 సంవత్సరాల కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలు, వ్యక్తిగత శుభ్రత, చదువు ప్రాముఖ్యత గురించి వివరించారు. 18 సంవత్సరాలు నిండేవరకు పెళ్లి చేసుకోవద్దని, ఏదైనా ఉద్యోగం సాధించిన తర్వాత పెళ్లి చేసుకోవాలని చెప్పారు. మొబైల్స్‌కు దూరంగా ఉండాలని, అపరిచితులను నమ్మొద్దని అన్నారు. చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కోసూరుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల ర్యాలీ చేపట్టారు. అనంతరం బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి, భాగ్యమ్మ, జ్యోతి, సుజాత, అరుణ, కస్తూర్బా ప్రిన్సిపాల్ సుమలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఇటీవల పదోన్నతి పొందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఉపాధ్యాయులకు విద్యాప్రమాణాలు, ఎఫ్ఏల నిర్వహణ, ఉన్నతి మొదలుగు విషయాలపై అవగాహనా కల్పిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రతినిధులు పోతర్ల సతీష్, గుగులోత్ రాందన్ విజయబాబు కోరారు.

దేవాలయాలకు సందర్శకుల తాకిడి

నవతెలంగాణ-మల్హర్‌రావు



శ్రావణ మాసం సోమవారంతో ముగిసింది. కాగా నెలంతా దేవాల యాలు సందర్శకులతో కిటకిటలాడాయి. కొందరు ఇళ్లల్లో పూజలు చేస్తే మరి కొందరు ఆలయాల్లోకి వెళ్లి పూజలు, వ్రతాలు చేశారు. దీంతో మం డలం లోని ఆయా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మండలంలోని ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో అఖండ దీపారాధనలు కొనసా గాయి. మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి,పెద్దమ్మతల్లి, అభయ ఆం జనేయ ఆలయాలతో పాటు మంథని నియోజక వర్గంలోని అన్ని గ్రామా ల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

కారోబార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీకాంత్ ఎన్నిక



నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామపంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది అసోసి యేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని ఆన్ సాన్‌పల్లి గ్రామానికి చెందిన కారొబార్ సాదుల శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్ లో ని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 33 జిల్లాల అధ్యక్షుల, కార్యదర్శుల, ముఖ్య నాయకుల కారోబార్, జీపీ సిబ్బంది స మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీకాంత్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించినట్లు చెప్పారు. ఈ సందర్భం గా శ్రీకాంత్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా కారోబార్, జీపీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.

కబ్జాల ఘనుడు 'ఏఆర్ కానిస్టేబుల్'

- మైలారం గుట్ట వెనుక భాగంలో నాలుగు ఎకరాల్లో చదును
- వికలాంగుడి పట్టా భూమి సైతం కబ్జా...
- పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు



నవతెలంగాణ-గణపురం

ప్రజలకు అండగా ఉండాల్సిన ఓ ఏఆర్ కానిస్టేబుల్... తన వంకర బుద్ధిని చూపించుకున్నాడు. ఏకంగా మైలారం గుట్ట వెనకాల ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడు. దాని పక్కన ఒక వికలాంగుని పట్టా భూమి ఉండగా వికలాంగుడిని బెదిరించి దాదాపు 30 గుంటల పట్టా భూమిని సైతం కబ్జా చేశాడు. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఏఆర్ కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. పట్టా భూమి బాధిత వికలాంగుడు దశరథ జనార్ధన స్వామి తెలిపిన వివరాల ప్రకారం....

మైలారం గ్రావమంలోని వికలాంగుడు దశరథ జనార్ధన స్వామికి మైలారం గుట్ట వెనకాల సర్వే నెంబర్ 117లో 7ఎకరాల18 గుంటల భూమి ఉంది. పట్టా పాస్ బుక్కులు కూడా ఉన్నాయి. దానికి ఆనుకొని సర్వే నెంబర్-205లో గుట్ట భూమి వందల ఎకరాలు ఉంది. ఆ భూమిలో దాదాపు 4 ఎకరాల నుండి 5 ఎకరాలు కబ్జా చేశాడు. దాని చుట్టూ బౌండరీ వేసుకున్నాడు. అంతటితో ఆగకుండా వికలాంగుడి పట్టా భూమిలో 30 గుంటల భూమి ఆక్రమించుకొని హద్దులు పెట్టుకున్నాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే 'ఏమి చేస్తావో చేసుకో...' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఈ విషయం సర్వే ఫీజు కట్టి ప్రభుత్వ సర్వేయర్‌తో కొలిపించి బాధితుడు హద్దులు కూడా పెట్టుకున్నాడు. అయినప్పటికీ హద్దులు పీకేసి వీరంగం సృష్టిస్తున్నాడు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ అయినా సదరు ఏఆర్ కానిస్టేబుల్ తీరు మారలేదు. తాను పోలీస్ అంటూ ఎవరు చెప్పినా విన ను అని భయభ్రాంతులకు గురి చేశాడు. దీంతో చేసేది ఏమీ లేక స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. అలాగే తహసీల్దార్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వికలాంగ భూబాధితుడు కోరాడు.

ప్రభుత్వ భూమి కబ్జా...

మైలారం గుట్ట వెనకాల ఉన్న 205 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని ఏఆర్ కానిస్టేబుల్ కబ్జా చేశాడు. మైలారం గుట్టలో దాదాపు వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కాగా సదరు ఏఆర్ కానిస్టేబుల్ దాదాపు నాలుగు నుండి ఐదు ఎకరాల భూమిని కబ్జా చేసి చుట్టూ పక్కల బౌండరీ కూడా పెట్టుకున్నట్టు ఆరోపణలున్నాయి. ప్రభుత్వ భూమి కబ్జాకాకుండా కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు

మైలారం గుట్టలో ఉన్న 205 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసినా ఊరుకునేది లేదని కఠిన చర్యలు తీసుకుంటాం. గుట్ట భూమే కాకుండా ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్నా ఎవరు ఆక్రమించినా కేసులు నమోదు చేసాం. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. ఈ విషయంలో గ్రామస్తులు కూడా మకు సహకరించాలి.



-తాసిల్దార్ సత్యనారాయణ స్వామి

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కృత్రిమరంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి చెరువులల, కాలువలలో నిమజ్జనం చేయడం వల్ల జలవనరులు కాలుష్యానికి గురవుతున్నాయని అన్నారు. తద్వారా జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పర్యావ రణ పరిరక్షణలో భాగంగా ప్రజలకు అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించినట్టు చెప్పారు. ఈ నెల 6వ తేదిన జిల్లాలోని ప్రధాన కూడళ్ళలో 8 అంగుళాల మట్టి గణపతిలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారితో నిర్వహిస్తామని అన్నారు. ప్రజలు మట్టి విగ్రహాలను పూజించి జలాశయాలు కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఏఈ సుభాష్, పరిశ్రమలశాఖ జీఎం సిద్ధార్థ రెడ్డి, డీఈఓ రాజేందర్, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు శైలజ, సునిత, ఉద్యానవన శాకాధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



నీట మునిగిన పంట పొలాలు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని పోచంపల్లి గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో గత మూడు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు రైతుల పంటలు నీట మునిగాయి. పోచంపల్లి గ్రామానికి చెందిన, పెంట రవి, అన్నారపు రాజేందర్, రైతుల పొలాలు వరద నీటిలో మునిగిపోయాయి. మండల వ్యాప్తంగా పత్తి, వరి, మిరప, మొక్కజొన్న పంటలు వరదలతో కొట్టుకుపోయాయి. దీంతో రైతులు అప్పులు తెచ్చి పంటలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలోని రైతుల పంటలను సర్వే చేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా చూడాలని బాధిత రైతులు కోరుతున్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీకి భారీగా వరద తాకిడి

- 85 గేట్లు ఎత్తివేత
- 9,02,550 క్యూసెక్కుల నీటి విడుదల

నవతెలంగాణ-మహదేవపూర్





తెలంగాణ, మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తింది. మంగళవారం మేడిగడ్డ బ్యారేజ్‌కి 9లక్షల2వేల 550 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం సరస్వతి బ్యారేజీకి 5లక్షల63వేల76 క్యూసెక్కుల నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో దిగువకు వదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంఘమం వద్ద నీటి ప్రవాహం 11.900 మీటర్లు కొనసాగుతోంది. కడెం ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో కాళేశ్వరం వద్ద గోదావరి మరింత పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు.

వరద ఉధృతిని అడిషనల్ ఎస్పీ పరిశీలన

కాళేశ్వరం గోదావరి ప్రధాన గేటు వద్ద మంగళవారం ప్రవాహ ఉధృతిని భూపాలపల్లి అడిషనల్ ఎస్పి బోనాల కిషన్, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోందని, నీటిమట్టం పెరుగుతోందని, షాపు యజమానులు, ప్రజలు, జాలర్లు, రైతులు, సందర్శకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం అంతరాష్ట్ర బ్రిడ్జిని పరిశీలించారు. వారి వెంట మహదేవ్‌పూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పలిమెల పోలీస్ స్టేషన్‌ను సందర్శన

మహదేవపూర్ ఉమ్మడి మండలంలోని పలిమెల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ సందర్శించారు. భారీ వర్షాల కారణంగా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతం ఉన్న మారుమూల పోలిస్‌స్టేషన్ కావడంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఛత్తీస్‌ఘడ్ దంతెవాడ జిల్లాలో పోలీసులకు, మావోయిస్టులకు ఎదురు కాల్పులు జరగడంతో మావోయిస్టులు మృతిచెందారని అన్నారు. కొంతమంది తప్పించుకొని తెలంగాణకు వచ్చే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, మహదేవపూర్ సీఐ రామచంద్రరావు పలిమెల ఎస్సై థామస్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పట్టాలు పొందిన రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ... అటవీ పట్టాలు రెండు దఫాలుగా పంపిణీ చేయగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 5000 పైచిలుకు రైతులకు పదివేల ఎకరాల వరకు పట్టాలు పొందారని అన్నారు. నాటి నుండి ఇప్పటివరకు బ్యాంకుల నుండి ఎలాంటి రుణం పొందలేదని, బ్యాంకర్లు అటవీ పట్టాలకు పంట రు ణాలు ఇవ్వడం లేదని అన్నారు. పంట పెట్టుబడి కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు. రెవెన్యూ భూములకు సంబంధించిన లావని పట్టాలకు కూడా రైతులందరికీ పూర్తిస్థాయిలో పంట రుణాలు ఇవ్వడం లేదని అన్నారు. పట్టా పొందిన ప్రతి ఒక్క రైతుకు బ్యాంకు రుణాలు అందించకుంటే సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతి పత్రం అందజేశామని, కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు, మనేటి బాపు, పొలం.పోచయ్య శివ తదితరులు పాల్గొన్నారు

విష జ్వరాల నుంచి ప్రజలను రక్షించాలి

నవతెలంగాణ-చిట్యాల

సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు డెంగ్యూ బారి నుండి ప్రజల్ని రక్షించాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల విష జ్వరాలతో చనిపోయిన బాధితులకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రక టించాలన్నారు. జిల్లాలో అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో జిల్లా ఉన్నత అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. జిల్లాలో తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో పారిశుధ్య చర్యలు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. పీహెచ్‌సీ సెంటర్లలో 24గంటలు వైద్యం అందేలా చూ డాలన్నారు. కార్యక్రమంలో ఐసా మండల అధ్యక్షులు రేణిగుంట్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి చింటూ, అరకొండ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ గుడాల కృష్ణమూర్తి హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు హాస్పిటల్ చేరుకొని కృష్ణమూర్తి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుడాల కృష్ణమూర్తి మహదేవ పూర్ సర్పంచిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా, కాళేశ్వరంలో నిత్యానందన సత్రం చైర్మెన్‌గా అనేక పదవులు చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు సేవలందించారని నాయకులు కొనియాడారు.

లబ్ధిదారుడికి ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నియోజకవర్గం పలిమెల మండలానికి చెందిన లబ్దిదారు దండెర సత్యం ఓపెన్ హార్ట్ సర్జరీ నిమిత్తం ఆయన నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విన్నవించగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంగళవారం సంబంధిత చెక్కును మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ

- నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి
- అంబటిపెల్లి పీహెచ్‌సీ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సోనాజీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్, పలిమెల మండలాల పరిధి అంబటిపెల్లి పీహెచ్‌సీలోని అన్ని గ్రామాలలో మంగళవారం డ్రైడే కార్యక్రమంతో పాటు,మహదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధి కిష్టారావుపేట గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య క్యాంపు నిర్వహించారు. చిన్నచిన్న రుగ్మతలతో బాధపడుతున్న వారిని పరీక్షించి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటిపెల్లి పీహెచ్‌సీ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వి సోనాజీ మాట్లాడారు. గ్రామంలో పర్యటించి ఇండ్లలో నిలువ ఉన్న నీటి డ్రమ్ములు, గోళాలు, కుండలు. వారంలో రెండుసార్లు మంగళవారం, శుక్రవారం శుభ్రపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోహెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు సుజాత, స్వరూపరాణి , ఆశాకార్యకర్తలు స్వప్న, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

33 కేవీ లైన్‌కు మరమ్మత్తులు
నవతెలంగాణ-పర్వతగిరి



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పర్వతగిరి మండలం లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా నెక్కొండ నుండి పర్వతగిరికి వచ్చే 33 కేవీ విద్యుత్ లైన్ క్లియర్ కోసం పర్వతగిరి నుండి విద్యుత్ సిబ్బందిని పంపించి మరమ్మత్తులు చేయిస్తున్నట్లు పర్వతగిరి ఏడి ఈ.చంద్రమౌళి తెలిపారు. నెక్కొండ రైల్వే ట్రాక్ దగ్గరలో పోల్ కు దగ్గరగా ఉన్న వర్టికల్ పాయింట్ జంపర్లను సరి చేయుటకు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం కావడం తో కొన్ని కొన్ని సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు

కళామతల్లి ముద్దు బిడ్డ తాళ్ల సునీల్‌కు గద్దర్ అవార్డు ప్రధానం
నవతెలంగాణ - చెన్నారావుపేట



మండలం లోని కోనాపురం గ్రామానికి చెందిన తాళ్ళ సునీల్ కు పాట మీద మమకారంతో గద్దర్ అన్నను స్ఫూర్తిగా తీసుకొని చాలామంది కళాకారులను వెలుగులోకి తీసుకొచ్చి తనదైన ముద్ర వేసుకున్న సకల కళా కోవిదుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, కళాకారుడు, రచయిత, గాయకుడు తాళ్ళ సునీల్‌కు తొర్రూర్‌లో గిద్దె గళం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గద్దర్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తాళ్ళ సునీల్ మాట్లాడుతూ తనను ఈ స్థాయిలో నిలబెట్టిన కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, సహాయ సహకారాలు అందించిన సినీ గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్, మిట్టపల్లి సురేందర్, అంబటి శ్రీనివాస్, యోచన, గోనె యువరాజ్, దార దేవేందర్, గిద్దె రాంనర్సయ్య పడిదం రాజేందర్, నెల్లుట్ల సుమన్, జూపాక శివ, గాదేపాక బాబు, బరిగెల రవీందర్ కిషన్, రంజిత్ పరమేష్, బిక్షపతి అనుమకొండ, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

కేజీబీవీలో వైద్య శిబిరం..
నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నల్లబెల్లి డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. జ్వరం, జలుబు వచ్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవిత కుమారుని పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు అందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ నిఖిల, డాక్టర్ శశి, సిబ్బంది కోమల, మాధవి, శ్రీలత, ఏఎన్ఎం ఆశా వర్కర్లు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, పాఠశాల ఏఎన్ఎం జ్యోతి, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత
నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన చిన్నపాక సారయ్య పసుల వెంకటయ్య లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అదే గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు దొమ్మాటి కొమురయ్య మతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

రుద్రగూడెం, బజ్జు తండాల్లో వైద్యసేవలు..
నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రుద్రగూడెం తండా, బజ్జు తండా గ్రామాలలో మంగళవారం మేడపల్లి వైద్యాధికారి పిబి ఆచార్య ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి 140 మంది ప్రజలకు వైద్య సేవలను అందించారు. ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. గ్రామాలలో మలేరియా, డెంగ్యూ జ్వరాలు ఎక్కువగా ఏర్పడుతున్నాయి. ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు ఉపయోగించాలని, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిలువ ఉండకుండా చూడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, ఎస్‌హెచ్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి
ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్
నవతెలంగాణ-కాశిబుగ్గ



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కేదాసి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు చాపర్తి కుమార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మంగళవారం కేదాసి మోహన్ సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కుమార్ చేస్తున్న దీక్ష చారిత్రాత్మకమని, కుమార్ ఆరోగ్యం క్షీణిస్తున్నందున వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని దీక్ష విరమింప చేయాలన్నారు. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధనకు పోరాడుతామన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సాయిని నరేందర్, కలకోటి మహేందర్, మదాసి సురేష్, తాడిశెట్టి క్రాంతి కుమార్, వనజ, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ
నవతెలంగాణ-కాశిబుగ్గ

రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి నగరంలోని ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దైనంపల్లి భద్రయ్య, ఆయన మనువడిని మంగళవారం దండోరా ఉద్యమ నేత ఈర్ల కుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. బాధితులను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ నాయకుడు ఈర్ల రాజేందర్, చెన్నోజు రఘుబాబు, వరంగల్ గద్దర్ పూసల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలి
నవతెలంగాణ - చెన్నారావుపేట



రాబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో చెన్నారావుపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో ఉన్న బండి హరీష్‌ని భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని నర్సంపేట యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం యూత్ ఎన్నికలలో భాగంగా యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో యూత్ సభ్యులందరికి ఐవై సి, ఎపిపి మెంబర్ షిప్ గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కల్లెపు రాజశేఖర్, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, సతీష్ రెడ్డి, గజ్జి రాజు, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, మండల నాయకులు ఎడ్ల నారాయణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మండల నర్సింహ రాములు, పురం మల్లయ్య, దేవేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మైదం రాకేష్, నవీన్, సుబ్బు, చారి, నాగరాజు, సాయి, వెంకటేష్, సుకుమార్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంలో కోతుల దేవేందర్‌కు డాక్టరేట్ ప్రధానం..
నవతెలంగాణ - పర్వతగిరి



పర్వతగిరి మండలం లోని కొంక పాక గ్రామానికి చెందిన కోతుల దేవేందర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం నకు గాను రసాయన శాస్త్ర విభాగంలో శాస్త్ర పరిశోధకుడిగా డాక్టరేట్ (పీహెచ్‌డీ) పొందారు రసాయన శాస్త్ర విభాగంలో డిజైన్ సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవల్యూషన్ క్యునోలైన్ డిరైవ్డ్ నావెల్ హెట్రో సైక్లిక్స్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ న్యూ మెథడ్స్ పై విశ్వవిద్యాలయ అసోసియేటివ్ ప్రొఫెసర్ డాక్టర్ కష్టంరాజు సూపర్ విజన్ ఆధ్వర్యంలో విజయవంతంగా దేవేందర్ తన పరిశోధనా గ్రంథాన్ని పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా విద్యాలయం సైన్స్ విభాగం దేవేందర్‌కు పీహెచ్‌డీ పట్టా ప్రధానం చేసినట్లు విశ్వవిద్యాలయం అడిషనల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పొందిన కోతుల దేవేందర్ వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక గ్రామానికి చెందిన వాడు కావడం విశేషం. ప్రస్తుతం దేవేందర్ హైదరాబాద్ చర్లపల్లిలోని డెవలప్‌మెంట్ వోసిమమ్ లాబరేటరీ ఆర్గనైజేషన్‌లో సైంటిస్ట్‌గా పని చేస్తున్నారు.

ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి



జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్
ఆర్‌డీటీ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ
నవతెలంగాణ -తాడ్వాయి/ములుగు

ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండపర్తి గ్రామంలో వర్షాల ద్వారా నష్టపోయిన 16 కుటుంబాలకు టార్పాలిన్, 14 రకాల నిత్యవసర సరుకులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఆర్‌డీటి సంస్థ ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపద సమయంలో సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు. తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న 16 గృహాలకు వారి కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం నుంచి కూడా నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్ డీహెంచ్‌వో డాక్టర్ అలెం అప్పయ్య, స్థానిక తహసిల్దార్ రవీందర్, ఆర్‌డీటి సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మాజీ సర్పంచ్ ఓర్సు సునీల్ దొర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జన సేవకురాలు సీతక్కపై విమర్శ చేసే స్థాయి బీఆర్ఎస్‌కు లేదు
నాయకులందరూ సహాయక చర్యలలో పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉండాలి
జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్
నవతెలంగాణ-ములుగు



సోషల్ మీడియా రాజకీయాలు మాని ప్రకృతి విపత్తు ద్వారా అల్లాడిపోతున్న ప్రజలకు సేవ చేయండని, జనసేవకురాలు సీతక్క పై విమర్శ చేసే స్థాయి బిఆర్ఎస్ పార్టీ లేదని, జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సహాయక చర్యలలో పాల్గొని ప్రజలకు అందు బాటులో ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న భీకర వర్షాల కారణంగా జిల్లా లోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, మరో రెండు రోజులు వర్షాలు వున్నాయని వాతావరణ శాఖ ప్రకటించినందున అందరూ కూడా తగు జాగ్రత్త లు పాటించి అత్యవసర పరిస్థితిలో తపాప ఎవ్వరు కూడా బయటకు రావద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు. వర్షాలతో ముప్పు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామ మండల జిల్లా, నియోజకవర్గ నాయకులు, సహాయక చర్యలలో పాల్గొని వారికీ అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా ఫ్లడ్స్ వచ్చి జిల్లాలోని ప్రజలంతా అవస్థ పడుతుంటే వారికీ చేదోడు వాడోడు గా వుంటూ సహాయక చర్యలలో పాల్గొనాల్సింది పోయి ప్రతిక్షణం ఏప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కి, జిల్లా ఎస్పీని సమన్వయంతో ఇంతటి ఇబ్బందికర పరిస్థితి లో ఎలాంటి ప్రాణ నష్టం కలుగకుండా తగు సూచనలు ఇస్తూ జాగ్రత్తలు చెప్తూ అధికారులతో రివ్యూ మీటింగ్ ల ద్వారా టెలికాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్న మంత్రి సీతక్కపై శవ రాజకీయాలు చేస్తున్నా బిఆర్ఎస్ నాయకుల్లారా సోషల్ మీడియా రాజకీయాలు మార్చుకొని ప్రజలకు ప్రకృతి విపత్తు ద్వారా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సహాయక చర్యలలో పాల్గొనండన్నారు. ఎలక్షన్ లు వచ్చినప్పుడు కాదు ఇలాంటి పరిస్థితి లో ప్రజల కష్టసుఖాల్లో ఉండాలి, మా నాయకురాలుపై విమర్శ చేసే స్థాయి మీ బిఆర్ఎస్ పార్టీ కి లేదన్నారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాడ ఎం అయ్యింది ఓట్ల కోసం రాజకీయం చేయడం కాదు, అధికారం కోసం రాజకీయం చేయడం కాదు ప్రజల కష్టసుఖాల్లో ఉండాలని, సోషల్ మీడియా బురద రాజకీయం మార్చుకోని సహాయక చర్యలలో పాల్గొనాలని తెలిపారు.

జంపన్నవాగుపై హైలెవెల్ బ్రిడ్జి మంజూరీ..
ఎలుబాక, పడిగాపూర్ గ్రామస్థులు అధైర్యపడద్దు..
కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లి దేవేందర్
నవతెలంగాణ -తాడ్వాయి



చింతల్ క్రాస్ వద్ద గల జంపన్న వాగుపై హై లెవెల్ బ్రిడ్జి మంజూర అయిందని, ఎల్బాగా పడిగాపూర్ గ్రామాల ప్రజలు ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని, పనులు చేస్తున్న ప్రజా ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకుల కపట బుద్ధి మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది ఏండ్ల కాలంలో ఏ ఒక్క మంత్రి గాని, జెడ్పీ చైర్మన్ గాని స్థానిక మండల నాయకులు గాని ఎలుబాక జంపన్నవాగు పై లోలెవల్ కాజ్వేపై హై లేవల్ బ్రిడ్జి నిర్మించాలని ఒక్కరూ కూడా గత ప్రభుత్వం దృష్టికి తీసుకుపోలేదని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క గత బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రి సీతక్క చొరవతో గత నాలుగు నెలల క్రితమే ఎల్బాక, పడిగాపూర్ వద్ద జంపన్న వాగుపై హైలెవల్ బ్రిడ్జి మంజూరు అయిందన్నారు. వర్షాకాలం కారణంగా పనులు నిలుపివేశారాని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు గ్రామ నాయకులు కావాలని ఇప్పుడు ఎలుబాక, పడిగాపూర్ గ్రామస్థులకు, మహిళలకు తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరైంది కాదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనవసరంగా తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ ఎంపీటీసీ రవీందర్, సింగల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ధిరెడ్డి, రంగరబోయిన జగన్, జిల్లా నాయకులు తాండాల శ్రీను, సీనియర్ నాయకులు బండారి చంద్రయ్య, మండల నాయకులు తాటి మల్లయ్య, శనిగరపు చిరంజీవి, ముజాఫర్ హుస్సేన్, ఆలేటి జైపాల్ రెడ్డి, గంట సాయిరెడ్డి, పిట్టల మహేందర్, భూపతి జనార్దన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి
సెర్ప్ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ గోలి కొమురయ్య



నవతెలంగాణ-పర్వతగిరి:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని వర్ధన్నపేట డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం గ్రామైక్య సంఘాల వివోఏ లకు క్లస్టర్ లెవెల్ రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో భాగమైన పెరటి కోళ్ల, పాడి గేదెలు, మదర్ యూనిట్ (పౌల్ట్రీ ఫామ్), మైక్రో ఎంటర్‌ప్రైజెస్, మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు అర్హత ఆసక్తిగల లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. అర్హులందరికీ సకాలంలో బ్యాంకు, స్త్రీ నిధి, సిఐఎఫ్ ద్వారా రుణాలు ఇప్పించి గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేటాయించిన టార్గెట్లను ఈనెల 10వ తేదీ లోపు పూర్తి చేయాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప్పరపల్లి వివో ప్రతినిధులు కట్ట రజిత, దాడి భవాని, వడి సంధ్య, ఇల్లంద కడారిగూడెం, ఉప్పరపల్లి వివోఏలు, తక్కలపల్లి శోభ, ఆకుల స్రవంతి, రమ్య, కత్తి, స్రవంతి, రమ, మమత తదితరులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి
నవతెలంగాణ - పర్వతగిరి

గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు. నిబంధనలు అతిక్రమించకుండా, పోలీసు అధికారుల అనుమతి తో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల ఆదేశాల మేరకు గణేష్ మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదన్నారు. .గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు లాంటి చర్యలు నిషేధమని తెలిపారు.పై నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాల పరిశీలన
సమాచారాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం..
తహసీల్దార్ కిరణ్‌కుమార్
నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని పలు కుటుంబాలు వర్ష తీవ్రతకు నేలమట్టమయ్యాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక తాహసిల్దార్ కిరణ్ కుమార్ గూడు కోల్పోయిన బాధిత ఆవాసాలను పరిశీలించారు. పాక్షికంగా, పూర్తిగా కూలిపోయిన గృహాలకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి చేరవేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో భారీ వర్షాల పట్ల కోల్పోయిన గృహాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారీ వర్షాల పట్ల మండలంలో నాలుగు గృహాలు పాక్షికంగా నేలమట్టమైనట్లు పేర్కొన్నారు. గృహాలు కోల్పోయిన వారిలో మనుబోతులగడ్డ గ్రామంలో రెండు, కొత్తూరు గ్రామంలో ఒకటి, మండల కేంద్రంలో ఒకటిగా గుర్తించినట్లు వారు పేర్కొన్నారు. బాధితులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించి ప్రభుత్వానికి చేరవేస్తున్నట్లు వారు తెలిపారు. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న గృహాలను వీడి సురక్షిత ప్రాంతాలలో ఉండాలని వారు ప్రజలను కోరారు. ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు
నవతెలంగాణ-పర్వతగిరి



తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు అప్పులు చేసి, పెట్టుబడి పెట్టి పంటల సాగు చేస్తున్న రైతులకు తుఫాను తీరని విషాదం మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి అర్హులైన రైతులకు పరిహారం అందేలా కృషి చేయాలన్నారు. ఇండ్లు కూలిన బాధితులకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ
నవతెలంగాణ-కాశిబుగ్గ

మట్టి విగ్రహాలు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతాయని మేధిని స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రకాష్ అన్నారు. నగరంలోని లేబర్ కాలనీకి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్తు..
ఎఎస్పీ శివమ్ ఉపాధ్యాయ
నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, కుటుంబలో ఒక్కరు చదువుకున్నా ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, ఇప్పుడు ఉన్న అవకాశాలతో అన్ని వర్గాల విద్యార్థులు ఎంత వరకు అయినా కూడా చదువుకునే అవకాశం ఉందని ఏటూరునాగారం ఎఎస్పీ శివమ్‌ఉపాధ్యాయ అన్నారు. మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏటూరునాగారం నార్త్ పాఠశాలకు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ వారు రూ. 1.40లక్షలు విలువ చేసే 20 డ్యూయల్ డెస్క్ బెంచీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఎస్పీ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాషింగ్టన్ తెలుగు అసోసియేషన్ బంధం ఈ పాఠశాలను ఎన్నుకొని విద్యార్థుల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని డబుల్ డెస్క్ బెంచీలను ఇవ్వడం చాలా మంచి విషయమని వారిని అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు ఈ వనరులను ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానం పొంది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. అంతేకాకుండా విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం సాధించి శారీరక మానసిక ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ బాధ్యులు పన్యాల నాగార్జునరెడ్డి, రాజేష్, గిరీష్‌రావు అలినేని, నితీష్ కుమార్ గొల్యాలను అభినందిస్తూ ప్రతినిధిగా వచ్చినటువంటి బద్దం సుదర్శన్‌రెడ్డిని పాఠశాల యాజమాన్యం సత్కరించింది. ఈకార్యక్రమంలో ఏటూరునాగారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, ఉపాధ్యాయులు రమాదేవి, రాంబాబు, సారంగపాణి, గ్రామ పెద్దలు చెన్న కేశవులు, విశ్వనాథం, తిరుపతమ్మ, లొటపెటల రాజేష్, పెండ్యాల ప్రభాకర్‌లు పాల్గొననారు.

భారీ వర్షాలకు రూ.70 వేల విలువచేసే గేదె మృతి
నవతెలంగాణ-గోవిందరావుపేట

గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల వరదల వల్ల మండలంలోని దుంపలగూడెం గ్రామానికి చెందిన బొల్లు ఏకాంబ్రం అనే రైతుకు చెందిన సుమారు రూ.70 వేల విలువ చేసూ సూడి గేదె మృతి చెందింది. ఏకాంబరం కథనం ప్రకారం ఆదివారం వదిలిపెట్టిన తర్వాత విపరీతమైన భారీ వర్షం ఉరుములు, మెరుపులతో కురియడం జరిగింది. ఆరోజు సాయంత్రం గేద ఇంటికి రాకపోవడంతో వెతకడం ప్రారంభించాం. రెండు రోజులైనా గేదే ఆచూకీ దొరకలేదు. మంగళవారం కర్రగుట్ట సమీపంలో చెప్పుల ఓర్రె లో పడి మృతి చెంది కనబడిందనీ తెలిపాడు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో తెలుపగా వీఆర్ఏలు వచ్చి పంచనామా చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కూడా వచ్చి చూసి రాసి ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ కూడా గేదే వద్దకు వచ్చి పోస్టుమార్టం నివేదిక ఇవ్వడం జరిగింది అన్నారు. భారీ వర్షం వల్ల రూ.70 వేల విలువ చేసి గేదెను కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. గ్రామస్తుల కూడా వర్షాల వల్ల నష్టం వాటిల్లినందున ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సూచించారు.

హెచ్ఐవీ ఎయిడ్స్‌పై ఐఈసీ అవగాహన
నవతెలంగాణ-గోవిందరావుపేట



హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ఐఈసీ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పస్రా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ విజిట్ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం సూపర్‌వైజర్ రజిని లింక్ వర్కర్ టి.కిషన్‌లు మాట్లాడుతూ హెచ్ఐవీ నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని, మొదటిది సుం`క్షితం కాని లైంగిక సంబంధాల వల్ల రెండవది కలుషితమైన సూదులు ఇంజక్షన్ల ద్వారా, మూడవది పరీక్షించని రక్త మార్పిడి వల్ల, నాలుగవది హెచ్ఐవీ తల్లి నుండి పుట్టబోయే బిడ్డకి ఈ నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్ష చేయించు కోవాలని సూచించారు ఒకవేళ హెచ్ఐవి గర్భిణీ స్త్రీ అయితే తల్లి నుండి పుట్టబోయే బిడ్డకి హెచ్ఐవీ ఎయిడ్స్ రాకుండా మందులు ఉన్నాయని చెప్పారు. హెచ్ఐవీ బాధితులను ప్రేమతో ఆదరిద్దాం వారిని వివక్షత చూపకూడదని, వారిని వివక్షత చూపితే గవర్నమెంట్ జీవో ప్రకారం రూ.5000 జరిమానా, మూడు నెలల వరకు బెయిల్ దొరకదని వివరించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం సరోజన, ఆశా వర్కర్ చంద్రకళ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం
నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఖాళీగా ఉన్న ఆర్థిక శాస్త్రం, వాణిజ్య శాస్త్రం, జంతు శాస్త్రం, వక్షశాస్త్రం, రసాయనశాస్త్రంతోపాటు కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులలో బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో జనరల్ క్యాటగిరి వారికి, ఓబిసి క్యాటగిరి వారికి 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం మార్కులు సాధించినవారు అర్హులన్నారు. ఈ నెల 5వ తేదీలోపు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని, ఎంపిక కోసం ఇంటర్వ్యూ, డెమో క్లాస్ నిర్వహించబడుతుందని, ఇంటర్వ్యూ, డెమో తేదీలు అభ్యర్థులకు ఫోన్ల ద్వారా సమాచారం ఇస్తామన్నారు. అభ్యర్థులు దరఖాస్తులను స్వయంగా కళాశాలలో 5వ తేదీ సాయంత్రం 4.30గంటల లోపు ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు 7093084347, 9490119483 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం
డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం
నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులో భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) లో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం మంగళవారం పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు దీనికి అర్హులని, ఎస్సీ ఎస్టీ వర్గానికి చెందిన అభ్యర్థులకు సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలన్నారు. పిహెచ్‌డి, ఎస్ఈటి, ఎస్ఎల్ఈటి, ఎస్ఈటీ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవం కలిగి ఉన్నవారికి వెయిటేజ్ ఉంటుందని, ఆసక్తి కలిగి, పైఅర్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన బయోడేటా తో పాటుగా అన్ని సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను 5వ తేదీ గురువారం సాయంత్రం 4గంటల లోపు కళాశాలలో సమర్పించగలరన్నారు. వీరిని డెమో, ఇంటర్వ్యూ, విద్యార్హతలు, అనుభవం ఆధారంగా ఎంపిక చేయబడుతుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | సెప్టెంబర్ 04, 2024 | www.navatelangana.com

బచ్చన్నపేటలో ఘనంగా శ్రీ కృష్ణ పల్లకి ఊరేగింపు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలో హిందూజ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మిల ఆధ్వర్యంలో ఘనంగా, కన్నుల పండుగగా జగత్ గురువు శ్రీ కష్ణ భగవానుని ప్రతిమ ఊరూరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్టి మాట్లాడుతూ ఈ ప్రపంచమంతయు ఏ శక్తి ఆధారంతో నిలిచి ఉన్నదో, ఆకాశములో సూర్యచంద్ర నక్షత్ర, గోళములు ఏ శక్తి ఆధారంతో తమ గమ్యములు తప్పక తేలియాడుచున్నవో, అణువణువునా ఏ శక్తి దైవముగా నిలచి అధిపతిగా ఉన్నదో. సకల దేవతలు ఏ శక్తిని దేవుడని పూజిస్తున్నారో, భూమి మీద గల అన్ని మతములకు ఏ శక్తి దేవునిగా ఉన్నదో. ఆశక్తియే ఒక మానవునిగా వచ్చిన జన్మ శ్రీకృష్ణునిది. శ్రీకృష్ణుడి చే చెప్పబడిన భగవద్గీత సారాంశమైన బ్రహ్మ, కర్మ, భక్తి యోగ సమాచారం తెలుసుకొని నిజమైన ధర్మమార్గమును ఆచరించాలని ఆశిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం, భువనగిరి, చేర్యాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ వైస్ ఎంపీపీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన కంకణాల రాజయ్య మరణించగా సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయంగా బాధిత కుటుంబానికి రూ. 5వేలు అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, పండుగ రాజేశ్వర్, బిక్షపతి, కనకయ్య, నారబోయిన మల్లేష్, నల్ల రాజయ్య, నర్రేముల చేరాలు, గుండె యాదగిరి, మారపాక సంపత్, శ్రీనివాస్, యాకస్వామి, నందు, తాటికొండ సంపత్, బలిజ రాజు, పాలకుర్తి నాగరాజు,పులి రవి, దామెర శ్రీను, బొల్లం నాగరాజు,మేకల అనిల్ పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసాన్ని పోషణ మాసంగా పిలుస్తారని సూపర్వైజర్ మనోహర అన్నారు. అందులో భాగంగానే మంగళవారం మండలంలోని గోపాల్ నగర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కేంద్రాల్లో నీ పిల్లలకు తమ తల్లుల చేత కథలను చదివించడం జరిగిందన్నారు. అలాగే ఫ్లాష్ కార్డ్స్ తో పనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అంగన్వాడి సెంటర్లలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా చెప్పడానికి వీలుగా మెటీరియల్స్ ఆక్టివిటీ బుక్స్, సెంటర్లలో అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరు తమ పిల్లలను అంగన్వాడి సెంటర్లో పంపియాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, అంగన్వాడీ టీచర్ భాగ్య, లక్ష్మి,ఆయాలు అంబవ్వ, యాదలక్ష్మి లు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బాచుపల్లి ఎల్లయ్య తల్లి వీరమ్మ పాకాల గ్రామానికి చెందిన ప్రముఖ ఫెర్టిలైజర్ వ్యాపారి నిలపాటి లక్ష్మారెడ్డి తల్లి వెంకటమ్మ అనారోగ్యానికి గురై మతి చెందగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝూన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా నాయకులు అబ్దుల్లా పట్టణ అధ్యక్షుడు రవీందర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఫెర్టిలైజర్ వ్యాపారి నిలబడి లక్ష్మారెడ్డి తల్లి వెంకటమ్మ అనారోగ్యానికి గురై మృతి చదగా మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదశాల మేరకు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సింగే రామోజీ ఆధ్వర్యంలో ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రాము, రైతు సమన్వయ సమితి మాజీ కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు రాజిరెడ్డి ప్రేమ్ కుమార్ సతీష్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పాలకుర్తి

టీపీటీఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని టిపిటిఎఫ్ మండల ఎన్నికల అధికారి ఇమ్మడి అశోక్ తెలిపారు. మంగళవారం జరిగిన టిపిటిఎఫ్ మండల కమిటీ ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా బమ్మెర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు డి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శిగా ధర్దేపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న పోగు వెంకట నర్సయ్యను ఎన్నుకున్నామని తెలిపారు. ఉపాధ్యక్షునిగా గూడూరు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఏ దయాకర్ రెడ్డి, కార్యదర్శులుగా చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎండిజసాహె సుల్తానా, వల్మిడి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న శ్రీనివాస్, వల్మిడి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ బుచ్చయ్యలను ఎన్నుకున్నామని తెలిపారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పాలకుర్తి టెంపుల్ కాలనీల పనిచేస్తున్న ఇమ్మడి అశోక్, పెద్ద తండా కె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ శేషగిరి రావులను ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ప్రమోషన్లు, పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. పాఠశాలల నిర్వహణకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం టిపిటిఎఫ్ నిరంతరం ఉద్యమాలు చేస్తుందన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : సీఐ వేణు


నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని స్టేషన్ ఘన్‌పూర్ సీఐ జి.వేణు అన్నారు. డివిజన్ కేంద్రంలో ఎస్సీ బాలుర వసతిగృహాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మత్తుపదార్థాల వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెడు స్నేహాలు, చెడు అలవాట్లు వదిలేయాలని, తల్లిదండ్రుల మాటలను వినాలని, ఉన్నతంగా చదువుకుని గురువులకి మంచి తేవాలని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు చిన్న వయస్సునుంచే మంచి అలవాట్లలో నడవాలన్నారు. మొబైల్ ఫోన్లు వాడే విద్యార్థులు అపరిచయ సందేశాలు, సంబంధం లేని లింక్స్ ఓపెన్ చేయవద్దని అన్నారు. తోటి విద్యార్థులతో సఖ్యతతో ఉండాలని, ఏలాంటి ర్యాగింగులకు పాల్పడవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ క్రైమ్ గురైనట్లైతే 1930 టోల్ ఫ్రీ నంబర్, 100 పిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుళ్లు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంగళవారం పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిశాయి. స్వామివారికి గవ్యాంతపూజలు విశేషాలంకరణ. శ్రీ సూక్త పూజా విధానము లలితా సహస్రనామ చండీ హవన ము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసిఅర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, మహా అన్నపూజ, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు,సూపర్డెంట్ వెంకటయ్య, అర్చకులు,డివిఆర్ శర్మ,అనిల్ శర్మ,నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

బీసీ బాలుర హాస్టల్లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ సంఘం బాలుర వసతి గహంలో మంగళవారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎం రజిత మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏమైనా జ్వరం, జలుబు లక్షణాలు ఉన్నట్లయితే ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ మాదర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సేవలు నిర్వహణకు బల్దియా సిద్ధం

నవతెలంగాణ-వరంగల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాను వరదలు ముంచెత్తడంతో తద్వారా ఏర్పడిన బురదను తొలగించి అక్కకడి ప్రజలకు పారిశుధ్య సేవలు అందించడానికి మంగళవారం బల్దియా ప్రధాన కారాయలయం నుండి పారిశుధ్య సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఈ సంద్దర్భంగా ఆయన మాట్లాడుతూ నగర్ మేయర్ గుండు సుధవరాణి కమిషనర్ అశ్విని తానాజీవాకడే ఆదేశం మేరకు బల్దియాకు చెందిన 150 మంది పారిశుద్ధ్య సిబ్బంది తో పాటల 10 స్వచ్ఛ ఆటోలు 5 టారకటర్స్ ఒక రోబో (బాబ్‌కార్ట్)తో పాటల సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూర్‌వైజర్, భాస్కర్, నరేందర్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంరాజు, రాజ్, సంపత్‌రెడ్డి అనిల్, చీకటట ప్రకాష్, జవాన్లు కొత్తకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని, మట్టి విగ్రహాలనే ప్రతిష్టించేలా అందరిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణం పై అవగహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాన్నీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతి లను అందిం చి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశాతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమౌతుందన్నారు. చెరువుల్లో మట్టి మేటలను తొలిగించటానికి, చెరువులో స్వచ్చత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని, మట్టి తో వినాయక విగ్రహాలు తయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రామచంద్రపురంలో అంగడి ప్రారంభం

బచ్చన్నపేట : మండలంలోని రామచంద్రగూడెంలో ప్రతి మంగళవారం అంగడి నిర్వహించుటకు గాను గ్రామస్తులు అందరూ ఏకమై తీర్మానం చేయడంతో కూరగాయల మార్కెట్ సాయంత్రము జరుగుతుందనీ దీనిని గ్రామ ప్రజలు ఉపయోగించుకొని తమకు కావలసిన నిత్యవసర కూరగాయలు గ్రామంలోనే లభిస్తుండడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటినుండి ప్రతి మంగళవారం కూరగాయల అంగడి జరుగుతుందని తెలిపారు.

దెబ్బతిన్న పంటలను సీపీఐ పరిశీలన



నవతెలంగాణ-గార్ల

మండలంలోని మద్దివంచ గ్రామంలో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న పంటలను సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ అనేక ఇబ్బందులు పడుతూ, లక్షల రూపాయలు వడ్డీ లకు తీసుకువచ్చి పంటలు వేసుకున్న తరుణంలో భారీ వర్షాలకు రైతుల ఆశలు అడుగంటాయని ఆవేదన వెలిబుచ్చారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు జనార్ధన్, సత్యనారాయణ, పిచ్చయ్య, వెంకన్న, బిక్షం, సక్రు, రైతులు తదితరులు ఉన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ



నవతెలంగాణ- దంతాలపల్లి

రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ శ్రీలతకు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వలన అనేక గ్రామాలు జలదిగ్బంధంలో కూరుకుపోయాయని అన్నారు. గ్రామాలు నీట మునిగాయని, ఇండ్లు ధ్వంసమయ్యాయని అన్నారు. పంటలు ఇసుక మేటలతో సాగుకు పనికిరాకుండా పోయిందన్నారు. కొన్ని ప్రాంతాలలో తినడానికి తిండిలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ సహాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు కట్టించాలని, నష్టపోయిన పంటలకు రూ.25వేల నష్టపరిహారం అందించాలని అన్నారు. తెగిపోయిన కుంటలు చెరువులను వెంటనే పునరుద్ధరిం చాలని, ఇసుక మేటలు కట్టిన పంట పొలాలను చదును చేసుకోవడానికి ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిర్రా యాకన్న, పొడిశెట్టి లింగన్న, బాణోత్ నరేష్, సంకేపల్లి యాకూబ్‌రెడ్డి, యాకన్న, రవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సింహ గర్జన సభను జయప్రదం చేయాలి

సేవాలాల్ సేన నాయకుల పిలుపు



నవతెలంగాణ-బయ్యారం

సెప్టెంబర్ 9న ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సంఘం పదవ ఆవిర్భావ సింహ గర్జన సభను జయప్రదం చేయాలని సేవాలాల్ సేన నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సింహ గర్జన సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో గిరిజనులకు సమానత్వం ఇవ్వాలని కోరారు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, జీఓ-33ను రక్షిస్తూ ఉన్న రిజర్వేషన్ ను కాపాడాలని కోరారు. అకాల భారీ వర్షాలకు నష్ట పోయిన గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15 న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, మానుకోట కోర్టు అవరణలో బంజారా బిడ్డ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జటోత్ ఠాను నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ భద్రునాయక్‌కి, భారీ వర్షానికి బలి అయిన బంజారా బిడ్డ యువ శాస్త్రవేత్త అశ్వినిలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సేవాలాల్ సేన మాజీ అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న, జిల్లా నాయకులు రమేష్, సేవాలాల్ ఉద్యోగ సేన జిల్లా నాయకులు అజ్మీర సునీల్, నాయకులు మహేష్, రేవంత్, సుమన్, సురేష్, రాఘవ, రాందాస్, బాలాజీ, సుమన్, శేఖర్, మాజీ ఎంపీటీసీ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి స్పోర్ట్స్ క్యాలెండర్ విడుదల

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియా సింగరేణి స్పోర్ట్స్ క్యాలెండర్‌ను మంగళవారం జీఎం హబీబ్ హుస్సేన్ విడుదల చేసినట్లు పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ఏరియాను మూడు గ్రూపులుగా విభజించినట్లు వెల్లడించారు. ఈనెల 7 నుండి అక్టోబర్ 26 వరకు 12 ఈవెంట్లలో విధి నిర్వహణలో ఉన్న మహిళలకు, పురుషులకు క్రీడలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎర్రగడ్డ కేసముద్రం టౌన్ - జమలాపురంలి

మృతులకు చిలువేరు సమ్మిగౌడ్ నివాళి

నవతెలంగాణ కేసముద్రం రూరల్



:కేసముద్రం పట్టణం ఎర్రగడ్డ కాలనీకి చెందిన సింగంశెట్టి కృష్ణమూర్తి వారి కుమారులు బతుకుతెరువు కోసం అంబేద్కర్ సెంటర్‌లో కుసుమ శ్రీ కంగన్ హాల్ పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద ఉధృతిలో షాపులోని సరుకులనన్నీ కొట్టుకొని పోగా నష్టం జరిగింది. ఇదే బాధలో గుండెపోటుకు గురై మృతి చెందగా మంగళవారం వారి పార్థివ దేహాన్ని సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించారు. మృతుడికి నివాళులర్పించి కుటుంబ సభ్యులు మృతుని భార్య లక్ష్మి, కుమారులు అనిల్ మధుకర్, కుమార్తెలు మణెమ్మ శ్రీలతను పరామర్శించారు. జమలాపురం గ్రామంకు చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది ఈదుల ప్రభాకర్ తండ్రి ఈదుల కొమురయ్య మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి మృతుడి భార్య పద్మ కుమారులు ప్రభాకర్, యాకన్న,వెంకటేష్, కూతురు రజితను పరామర్శించి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు గండి వీరేందర్,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్, ఆగే రాము, ఖాసీం, ఆగే చిన్న వెంకన్న,మదార్,జల్లంపల్లి సుధాకర్, జల్లంపల్లి శ్రీకాంత్ తదితరుల ఉన్నారు.

వినాయక విగ్రహాల వివరాలు నమోదు చేసుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంతోపాటు మండల పరిధి గ్రామాల్లో రానున్న వినాయకచవితిని పురస్కరించుకొని వినాయక విగ్రహాలను పెట్టదల్చుకున్న కమిటీలు, ఆర్గనైజేషన్లు, ఇతర యూత్ కమిటీలు సంబంధిత వివరాలు నమోదు చేసుకోవాలని మహదేవపూర్ ఎస్ఐ కె పవన్‌కుమార్ ప్రకటనలో కోరారు. విగ్రహాలను పెట్టదల్చుకున్న స్థలం, విగ్రహం ఎత్తు, నిమజ్జనం స్థలం, కమిటీ మెంబర్లు, ఇతర వివరాలన్నిటిని మహదేవపూర్ పోలీస్‌స్టేషన్‌కి వచ్చి నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే విగ్రహ వివరాలను మీసేవాలో గానీ, సంబంధిత వెబ్ సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని అన్నారు. విగ్రహ మండపాల వద్ద డీజేలకు పర్మిషన్ లేదని, ఎవరు డీజేలు ఉపయోగించకూడదని అన్నారు. మైకులు పెట్టాలనుకుంటే పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా కరెంటు తీగల కనెక్షన్లకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపం వద్ద ఎల్లప్పుడూ ఇద్దరు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎటువంటి గొడవలు లేకుండా శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని ఎస్ఐ కోరారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వామపక్షాల నిరసన

నవతెలంగాణ-తొర్రూర్ రూరర్



తొర్రూరు నుండి నర్సంపేట వైపు వెళ్లే రోడ్డు అమ్మపురం కల్వర్టు తెగి రాకపోకలు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో తొర్రూరు నర్సంపేట రోడ్డు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులు చేయాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అమ్మాపురం గ్రామం వద్ద తెగిన ప్రధాన రోడ్డు కల్వర్టు వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూర్ నర్సంపేట ప్రధాన రహదారి తెగి నాలుగు రోజులైనా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడంలో మండల అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జోక్యం చేసుకొని రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేసి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గంభీర ప్రకటనలతో కాలయాపన చేయడం సరికాదని అన్నారు. తాత్కాలిక మరమ్మత్తులు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్లను మరమ్మత్తులు చేసి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం వరదతో దెబ్బ తిన్న వరి, మొక్కజొన్న పంటలను బాధిత రైతులతో కలిసి పరిశీలించారు. పంట దెబ్బతిన్న రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఆహార పంటలకు రూ.30వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు నష్టపరిహారాన్ని అందించాలని అన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి అప్పులను రద్దుచేసి కొత్త అప్పులను వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఓమ బిక్షపతి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు గజ్జి యాకయ్య, గణపురం లక్ష్మణ్, కొత్త వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, జిలకర పరుశరాములు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మరమత్తు పనులకు రూ.15 కోట్లు ఇవ్వాలని సీఎంకు వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో దెబ్బ తిన్న రహదారులు ఇతర పనులకు రూ.15 కోట్ల నిధులు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించి మాట్లాడారు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు, పైపులైన్లు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, నిర్మాణ పనులు బంధం చెరువు, నిజాం చెరువు నాలాలు ఏర్పాటు పనుల కోసం మున్సిపాలిటీకి రూ.15 కోట నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే మురళి నాయక్ సమక్షంలో ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-బయ్యారం

తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న అన్నారు. మంగళవారం మండలంలో ఏఐకేఎంఎం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుఫాను వలన నష్టపోయిన రైతుల కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం జిల్లాకు ఐదు కోట్ల రూపాయల చొప్పున కేటాయించిన తీరు ప్రభుత్వ చిత్తశుద్ధి ఎలా ఉందో అర్థమవుతుందని అన్నారు. జిల్లాలో 18 మండలాలు ఉంటే ఒక్కొక్క మండలానికి ప్రభుత్వం కేటాయించిన నిధులు రూ.35 లక్షలు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. మండలానికి సుమారు 30 నుండి 35 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్కొక్క గ్రామ పంచాయతీకి లక్ష రూపాయలు కూడా కేటాయించని స్థితిలో రైతాంగాన్ని, ప్రజలను ఏ విధంగా ఆదుకుంటారని ప్రశ్నించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి మిర్చి పంటకు ఎకరానికి రూ.లక్ష వరి, పత్తి పంటకు రూ.75 వేలు, మొక్కజొన్న పంటకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెగిపోయిన కుంటలు, రోడ్లు, కల్వర్టుల పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్తానిక తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి తోకల వెంకన్న, జిల్లా నాయకులు చింతా వెంకన్న, మండల నాయకులు రామచంద్రుల మురళి, యాతం రమణారెడ్డి, మెరుగుమల్ల శంకర్, నాయకులు రాముడు, కష్ణ నిరంజన్, సైదులు ఉప్పలయ్య, సాంబన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ మరమ్మత్తు పనులు పూర్తి

ట్రయల్ రన్ నిర్వహిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మహబూబాబాద్



భారీ వర్షాలు మూలంగా దెబ్బతిని కొట్టుకుపోయిన రైల్వే ట్రాక్ మరమ్మత్తు పనులు పూర్తి అయినట్లుగా రైల్వే అధికారులు తెలిపారు. మహబూ బాబాద్- తాళ్లపూసపెల్లి స్టేషన్ మధ్య పెద్దమ్మని వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. అలాగే ఇంటికన్నె నెక్కొండ మధ్య రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. ఇదే రహదారిలో మరో 10 ప్రాంతాల్లో రైల్వే ట్రాక్ స్వల్పంగా నష్టం వాటిల్లింది ఈ మొత్తం ట్రాక్ మరమత్తు పనులను పూర్తి చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రం ట్రయల్ రన్‌గా గూడ్స్ నడిపించారు. ట్రాక్ దెబ్బతిన్న 48 గంటల్లో పునరుద్ధరించడం రికార్డు అని అధికారులు అంటున్నారు. ట్రయల్ రన్ సక్సెస్ అయితే నేటి నుంచి రైలు నడవనున్నారు.

నష్టపోయిన కార్మికులను ఆదుకోవాలి

పబ్లిక్ అండ్ ప్రవేట్ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

భారీ వర్షాలకు నష్టపోయిన పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని పబ్లిక్ అండ్ ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి ప్రకటనలో కోరారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెరువులుకుంటలు తెగిపోయాయని, వాగులు ఉప్పొంగి రోడ్లు తెగిపోయాయని అన్నారు. ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు డిగ్రీలు చదువుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కొంతమంది ఆటో కార్మికులుగా, ట్రాలీ ఆటోలు, ఇతర ప్రవేటు వాహనాలు నడుపుకుంటూ జీవిస్తున్నారని అన్నారు. ఫైనాన్స్ లో వెహికల్స్ కొనుక్కొని నడుపుకుంటూ జీవిస్తున్నారని, అకాల భారీ వర్షాలకు ఇంటి దగ్గర పెట్టుకున్న వెహికల్స్ భారీ వరదలకు కొట్టుకుపోయాయని అన్నారు. ప్రజల రవాణా నిమిత్తం వెళ్లి వరదలో చనిపోయిన బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని అన్నారు. వెహికల్ కొట్టుకుపోయిన వారికి రూ.లక్ష ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

విష జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు



విష జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. మంగళవారం డ్రైడే లో భాగంగా 5వ వార్డ్ లో ట్యూస్డే డ్రై డే కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతిరోజు తడి, పొడి చెత్తను వేరుచేసి విజిల్ వేస్తూ వచ్చే తమ మున్సిపల్ సిబ్బందికి అందచేయాలని అన్నారు. విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టుపక్కల వర్షపు నీరు పిచ్చిమొక్కలు ఉండకుండా చూడాలని అన్నారు. ఇంటింటికి వచ్చే వార్డు ఆఫీసర్, మెప్మా ఆర్పీలకు, ఆశ వర్కర్లకు సహకరించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా హాస్పిటల్‌కి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి, వార్డ్ ఆఫీసర్లు రాము, ప్రభాకర్, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-గార్ల

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సక్రు డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ఎఐకేయంఎస్ అధ్వర్యంలో మంగళవారం డిప్యూటి తహసిల్దార్ సుధాకర్, ఎవో కె.రామారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ వరదలకు గార్ల, రాంపురం, మద్దివంచ అనేక గ్రామాలలో పత్తి, వరి, మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అందోళన వ్యక్తం చేశారు. మరో 2-3 రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్షాలను ప్రకృతి విపత్తుగా పరిగణించాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు ఎస్ మనోహర్,యం. వీరభద్రం, సక్రు,యం.మానియా, సిహెచ్ గణేష్, మంగయ్య, నాని, బాబు, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల దారి మళ్లింపు : డీఎం ఎం శివప్రసాద్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నుండి వివిధ రూట్లో బస్సులను దారి మళ్లింపు చేసి నడపుతున్నట్టు డిపో మేనేజర్ ఎం శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కువగా వర్షాలు కురవడం వల్ల రోడ్లు రహదారులు దెబ్బ తినడంతో దారి మళ్లింపు చేసి బస్సులు నడుపుతున్నట్టు తెలిపారు.

మహబూబాబాద్- కురవి ఖమ్మంరూట్ లో ములకలపల్లి వరకు బస్సులు నడుపుతున్నామని అన్నారు. ఖమ్మం వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం మహబూబాబాద్- డోర్నకల్ లింగాల మీదుగా ఖమ్మం బస్సులు నడుపుతున్నామన్నారు. మహబూబాబాద్ -నెక్కొండ-కేసముద్రం వరంగల్ రూట్‌లో మహబూబాబాద్ నుండి కేసముద్రం ఇనుగుర్తి-రెడ్లవాడ- నెక్కొండ మీదుగా వరంగల్ బస్సులు నడుపుతున్నామని తెలిపారు . తొర్రూర్ రూట్‌లో మహబూబాబాద్ నుండి కేసముద్రం -ఇనుగుర్తి-నెల్లికుదురు మీదుగా తొర్రూర్ బస్సులు, సూర్యాపేట రూట్‌లో ధర్మారం స్టేజి వరకు మహబూబాబాద్ డిపో బస్సులు నడుపుతున్నామని అన్నారు. మరిపెడ బంగ్లా నుండి సూర్యాపేట వరకు సూర్యాపేట డిపో బస్సులు నడుపుతున్నామని తెలిపారు. మహబూబాబాద్ నుంచి ఇల్లందు, మహబూబాబాద్ నుండి నర్సంపేట-వరంగల్-హనుమకొండ- హైదరాబాద్ రూట్‌లో కూడా బస్సులను యధావిధిగా పునర్ ప్రారంభించినట్టు తెలిపారు. ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు

హై లెవల్ వంతెన నిర్మాణానికి కృషిచేయాలి

నవతెలంగాణ-గార్ల

రాంపురం సమీపంలో ఉన్న పాకాల చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన శాస్త్రవేత్త అశ్వినీ పురుషోత్తమాయ గూడెం ఆకేరు వరద నీటిలో మృతిచెందగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం గంగారం తండాకు వచ్చి మృతుల కుటుంబాన్ని పరామర్శించారు. కాగా పాకాల యేటి పై హై లెవల్ వంతెన విషయాన్ని వివరించారు. హై లెవల్ వంతెన లేక పోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను వేం నరేందర్ రెడ్డికి వివరించారు.

వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి హై లెవల్ వంతెన నిర్మాణ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి అవసరమైన నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



రైతులను ఆదుకోవాలి : మాజీ సర్పంచ్

నవతెలంగాణ-గార్ల

భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ సర్పంచ్ కుసిని బాబురావు డిమాండ్ చేశారు. భారీ వర్షాలతో వరదల కారణంగా దెబ్బతిన్న వివిధ పంటలను మండలంలోని మద్దివంచ గ్రామంలో న్యూడెమోక్రసి అధ్వర్యంలో మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ పాకాల యేటి పరివాహక ప్రాంతంలో వరదనీరు కారణంగా పంట పొలాలలో ఇసుక మేటలు వేసి పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. లక్షల రూపాయలు పెట్టు బడి పెట్టిన రైతులకు వర్షాలు తీరని నష్టాన్ని కలిగించాయని అన్నారు. పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారావు, జి మల్లేశం, శ్రీ రాములు, మై బెల్లి, వెంకన్న,రవి,బిక్షం,జి.సక్రు, మహేష్ తదితరులు ఉన్నారు.

గూడూరు నుండి సీఎం కాన్వాయ్.. బారులు తీరిన జనం

నవతెలంగాణ-గూడూరు



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన కాన్వాయ్‌లో గూడూరు మండల కేంద్రం నుండి నర్సంపేట, వరంగల్, హనుమకొండ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లారు. అకాల వర్షంతో ఖమ్మం మహబూబాబాద్ జిల్లాలో తీర నష్టం జరగగా పర్యటనలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా పర్యటించే పలు ముంపు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర నష్టం జరిగిన ప్రాంతా లను మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో రీవ్యూ సమావేశం అనంతరం సీఎం కాన్వాయ్ గూడూరు మీదుగా వెళ్లింది. కాగా వర్షం సైతం లెక్కచేయకుండా జనం కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుకు ఇరువైపులా బారులు తీరారు ముఖ్యమంత్రి అయ్యాక మొదటిసారిగా గూడూరు మీదుగా వెళ్లారు.

గార్ల: అకేరు వాగు వరదలో చిక్కుకొని మృతి చెందిన యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్వినీ కుటుంబాన్ని కారేపల్లి మండలం గంగారం తండాలో పరామర్శించి మండలం లోని పుల్లూరు గ్రామం మీదుగా కాన్వాయ్ లో ప్రయాణిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ని చూసి సమీప గ్రామాల ప్రజలు, అభిమానులు కేరింతలతో సందడి చేశారు. గంగారం మీదుగా కాన్వాయ్ లతో భారీ బందోబస్తు తో రోడ్డు మార్గం లో సీఎం వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న అ పార్టీ నాయకులు, సమీప గ్రామాల ప్రజలు, అభిమానులు రేవంత్ రెడ్డిని చూసేందుకు రోడ్లకు ఇరువైపులా నిలబడగా కాన్వాయ్ లో ప్రయాణిస్తున్న సియం రేవంత్ రెడ్డి చేతులు లేపి టాటా చెప్పుతూ అభిమానులను ఉత్సాహపర్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా సీఎం రేవంత్ రెడ్డి మండలం మీదుగా వెళ్లడంతో అభిమానుల ఉత్సాహం ఉరకలేసింది.